మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?

M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com

సంప్రదించండి



# మనం

జనం కోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి

ఉత్తరాంధ్ర జిల్లాలు

మంగళవారం | 12 | మే | 2026 పేజీలు : 12

# ఫిర్యాదు రీ-ఓపెన్ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత హెచ్వోడీదే

## పీజీఆర్ఎస్ సమీక్షలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్



**విశాఖపట్నం , మే 11 ( మనం న్యూస్ ) :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజల నుంచి వచ్చే వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఫిర్యాదుదారులు అసంతృప్తి చెందకుండా సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి రీ-ఓపెన్ కాకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖాధిపతులదేనని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ స్పష్టం చేశారు.సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత కాలపరిమితిలోగా ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ వేదికగా అందుతున్న కొన్ని సేవలను ప్రత్యేకంగా నమోదు చేయాలని సూచించిన కలెక్టర్, సమస్యకు సరైన పరిష్కారం చూపటంతో పాటు సంబంధిత ఎండార్స్‌మెంట్‌ను కూడా ఫిర్యాదుదారులకు అందజేయాలని చెప్పారు.

**వివిధ సమస్యలపై 348 వినతులు సమర్పణ**

పీజీఆర్ఎస్‌లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు భూ వివాదాలు, ఉపాధి, సంక్షేమ పథకాలు, ఆదాయ ధృవపత్రాలు, గృహ స్థలాలు, తాగునీరు, పెన్షన్లు తదితర సమస్యలపై 348 వినతులు సమర్పించారు. వాటిలో రెవెన్యూ విభాగానికి సంబంధించి 35, జీవీఎంసీకి చెందినవి 76, పోలీస్ శాఖకు సంబంధించి 27, ఇతర విభాగాలకు చెందినవి 210 ఉన్నాయి. సాధారణ పీజీఆర్ఎస్ లో కలెక్టర్ తో పాటు, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు, ఏడీసీ సత్యవేణి, రెవెన్యూ క్లినిక్ లో ఆర్డీవోలు, తహశీల్దార్లు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అర్జీలు కాలపరిమితి లోగా పరిష్కరించాలి

**- పిజిఆర్.ఎస్ కు - 123 , రెవెన్యూ క్లినిక్ కు 145 అర్జీలు : జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్**


2వ పేజీలో

**అనకాపల్లి , మే 11 ( మనం న్యూస్ ) :** పి జి ఆర్ ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఎట్టి పరిస్థితుల్లోను రీ ఓపెన్ కాకూడదని వివిధ శాఖల అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం ల లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్, రెవెన్యూ

# కుంచమాంబ అమ్మవారి జాతర సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

**గాజువాక , మే 11 ( మనం న్యూస్ ) :** పాత గాజువాక లో జరుగనున్న శ్రీ శ్రీ శ్రీ కుంచుమాంబ అమ్మవారి పండుగ మహోత్సవాల సందర్భంగా 8 స్టేజీలపై సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడుతున్న దృష్ట్యా, ప్రజల సౌకర్యార్థం రేపు ఒక్కరోజు క్రింది విధంగా ట్రాఫిక్ ఆంక్షలు విధించడమైనది.పాతగాజువాక నుండి కొత్త గాజువాక మీదుగా మల్కాపురం వైపు వెళ్లే వాహనములు ఎడమ రోడ్డుకు బదులుగా కుడి రోడ్డుపై ప్రయాణించవలెను. మల్కాపురం నుండి పాత


2వ పేజీలో

# వీఆర్‌గూడెం గ్రామంలో పెరుగుతున్న కిడ్నీ సమస్యలు


2వ పేజీలో

**నీటి పరీక్షలు నిర్వహించాలని యువత డిమాండ్**

**శ్రీకాకుళం, మే 11 ( మనం న్యూస్ ) :** శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలంలోని వీఆర్‌గూడెం గ్రామంలో రోజురోజుకు పెరుగుతున్న కిడ్నీ సంబంధిత వ్యాధుల సమస్యపై గ్రామ యువత ఈ రోజు నిర్వహించిన జిల్లా గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ ఒ స్పెషల్ కలెక్టర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక మంది కిడ్నీ వ్యాధులతో బాధపడుతుండగా, ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వీఆర్వో



**అనకాపల్లి , మే 11 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లాలో అవినీతి తిమింగలం ఏసిబి వలకు చిక్కింది. 1.50 లక్షలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీకి అధికారులు పట్టుకున్నారు. అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మండలంలో గల పెదతీనార్ల వీఆర్వో చిట్టిబాబు. లంచం తీసుకుంటుండగా అందిన సమాచారం మేరకు ఏసిబి అధికారులు మాటవేసి పట్టుకున్నారు.భూమి విషయంలో పాస్ పుస్తకం చేసేందుకు 2 లక్షలు వీఆర్వో డిమాండ్ చేశారు. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి నేతృత్వంలో 1. 50 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. నక్కపల్లి తహసిల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న దాడులు.

# అర్జీలు కాలపరిమితి లోగా పరిష్కరించాలి

ఒకటి తరువాయి

క్లినిక్ ల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, డి.ఆర్వో వై సత్యనారాయణ రావు జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అధి కారులను వివరాలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజన్, మండల, గ్రామ, వార్డు స్థాయిలలో నిర్వహించే ( పిజిఆర్ఎస్) కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరయి ఆయా స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి, ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి వారి శాఖ లకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి, గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు. తదుపరి జిల్లా కలెక్టర్ పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజల నుండి 123విజ్ఞప్తులు స్వీకరించారు. మరియు రెవిన్యూ క్లినిక్ లో 145 మొత్తం 268 విజ్ఞప్తులు అందాయి. కార్యక్రమంలో ఐసిడిఎస్‌పిడి సూర్య లక్ష్మి, పిడిడి ఆర్డీ డి, శచీ దేవి , జిల్లా ఎక్సయిజ్ అధికారి వి.సుదీర్, సి పి ఓ జి. రామారావు, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా, జిల్లా వ్యవసాయ అధికారి ఆశా దేవి, ఇతర జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# వీఆర్‌గూడెం గ్రామంలో పెరుగుతున్న కిడ్నీ సమస్యలు

ఒకటి తరువాయి

ప్రస్తుతం కూడా కొంతమంది డయాలసిస్ చికిత్స పొందుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. గ్రామంలో కిడ్నీ సమస్యలు అధికంగా పెరగడానికి తాగునీటి నాణ్యత ఒక ప్రధాన కారణంగా ఉండవచ్చని గ్రామ యువత అనుమానం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు ఉపయోగిస్తున్న తాగునీటి నమూనాలను వెంటనే పరీక్షించి, నీటిలో హానికర రసాయనాలు లేదా కాలుష్య కారకాలు ఉన్నాయా అనే విషయాన్ని శాస్త్రీయంగా పరిశీలించాలని అధికారులను కోరారు. అదేవిధంగా గ్రామంలో సమగ్ర ఆరోగ్య సర్వే నిర్వహించి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక అధ్యయనం చేయాలని విజ్ఞప్తి చేశారు. యువత వినతిని శ్రద్ధగా విన్న జిల్లా జాయింట్ డ స్పెషల్ కలెక్టర్ గారు వెంటనే స్పందించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (ఐవీఎూ) గారితో మాట్లాడారు. గ్రామంలో ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే నీటి నమూనాలను పరీక్షించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసి చర్యలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. ఈ సందర్భంగా గ్రామ యువత మాట్లాడుతూ, "గ్రామ ప్రజల ఆరోగ్యం కాపాడటమే మా ప్రధాన లక్ష్యం. కిడ్నీ సమస్యల అసలు కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపించాలని కోరుతున్నాం" అని తెలిపారు. అధికారుల తక్షణ స్పందనపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కార్బన్ మోనాక్సైడ్ వాయు లీక్ నలుగురికి అస్వస్థత



**గాజువాక , మే 11 ( మనం న్యూస్ ) :** విశాఖ స్టీల్ ప్లాంట్ లో సోమవారం ప్రమాదం చోటు చేసుకుంది నలుగురు కార్మికులు అస్వస్థ తకు గురయ్యారు.ఉక్కు కర్మాగారంలో థర్మల్ పవర్ ప్రాజెక్ట్ విభాగంలో కార్బన్ మోనాక్సైడ్ వాయువు లీక్ అవ్వడంతో నలుగురు కాంట్రాక్టు కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. పెదగంట్యాడ ప్రాంతంకి చెందిన దాసరి తాతారావు(55), దాసరి అప్పన్న రెడ్డి( 43), టీ దేవాడకి చెందిన ఎండి. అజీజ్ ( 51) , హుటా హుటా గాజువాకలో ఆర్కే హాస్పిటల్ కి తోటి కార్మికులు తరలించారు.సంఘటనపై స్టీల్ ప్లాంట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రతిపక్షాల కుట్రలు

- బాధ్యులపై చర్యలు తప్పవు
- టెక్కలి జిల్లా ఆసుపత్రిని మంత్రి కింజరాపు ఆకస్మిక తనిఖీ
- ఆసుపత్రి సూపరింటెండెంట్ కు ప్రశ్నలు వర్షం కురిపించిన మంత్రి
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- 24 గంటల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించిన మంత్రి
- సిఎంఆర్ కింద రూ. 20 లక్షల విలువైన వైద్య పరికరాల పంపిణీ



**టెక్కలి , మే 11 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం ఉదయం టెక్కలి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 8:45 గంటలకే ఆసుపత్రికి చేరుకున్న మంత్రి, రిజిస్టర్లు, వార్డులు వైద్య సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు.

**సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం**

తనిఖీ సమయంలో సుమారు 44 మంది సిబ్బంది విధులకు గైర్హాజరు కావడాన్ని మంత్రి తీవ్రంగా పరిగణించారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడితే సహించేది లేదని హెచ్చరిస్తూ, ఇటీవల జరిగిన నీటి సమస్యపై తీవ్రంగా పరిగణలోకి తీసుకున్నారు తక్షణమే విచారణ జరిపి 24 గంటల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

**ప్రతిపక్షాల కుట్రపూరిత చర్యలు**

ఆసుపత్రిలో నీటి సమస్యను సాకుగా చూపి ప్రతిపక్ష పార్టీలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని మంత్రి మండిపడ్డారు. "సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి కానీ, ముందస్తు ప్రణాళికతో పక్క పార్టీ వారు వాటర్ ట్యాంకర్లతో రావడమేంటని" అధికారులకు ప్రశ్నల వర్షం కురిపించారు.ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే దురుద్దేశంతోనే ఇటువంటి పనులు చేస్తున్నారని, వీటికి సహకరించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

**వైద్యులకు దిశానిర్దేశం**

"వైద్యో నారాయణో హరి" అన్న నానుడిని గుర్తు చేస్తూ, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి సూచించారు. చిన్న సమస్యలకు సైతం రోగులను ఇతర ప్రాంతాలకు రిఫర్ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం, రూ. 20 లక్షల సీఎస్ఆర్ నిధులతో సమకూర్చిన అత్యాధునిక వైద్య పరికరాలను ఆసుపత్రికి అందజేశారు.తనిఖీలో భాగంగా మంత్రి చిన్నపిల్లల వార్డు, గర్భిణీల విభాగం మరియు డయాగ్నోస్టిక్ సెంటర్‌ను సందర్శించారు. రోగులతో స్వయంగా మాట్లాడి, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? మందులు సక్రమంగా ఇస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పర్యావరణ హితంగా మరియు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) నిధులు సుమారు రూ.20 లక్షల విలువైన ఆసుపత్రి వసతులను సమకూర్చారు. ఇందులో ఆపరేషన్ టేబుల్లు - 4, మల్టీపారా మానిటర్ లు - 5, వీన్ ఫైండర్స్- 2,రోగుల విశ్రాంతి చైర్స్ - 20 అందజేశారు. తక్షణమే ఆయా విభాగాలలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్య క్రమంలో ఆసుపత్రి ఇన్చార్జి సూపరిండెంట్ డా,మహారాజ్, డా, లక్ష్మణ రావు, చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ వరలక్ష్మి, వైద్యులు అపర్ణ, ఉదయశ్రీ, మురళీకృష్ణ పాల్గొన్నారు




# కుంచమాంబ అమ్మవారి జాతర సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

ఒకటి తరువాయి

గాజువాక వైపు వచ్చే వాహనములు కొత్త గాజువాక నుండి కనితి మార్కెట్ మీదుగా ప్రయాణించి, వంటిల్లు జంక్షన్ మీదుగా ఎన్ హెచ్ చేరుకొని అనకాపల్లి బస్టాప్ వద్ద పాత గాజువాకకు చేరవలెను.పాత గాజువాక నుండి ఆర్ఐఎన్ఇ హాస్పిటల్ ఎంటర్‌ప్రైజెస్ వరకు ఉన్న సర్వీస్ రోడ్డుపై ఎటువంటి వాహనములు ప్రయాణించరాదు. ఆ వాహనములు మెయిన్ రోడ్డుపై ప్రయాణించవలెను. ఏపీ ట్రాన్స్‌కో నుండి పాత గాజువాక వరకు ఉన్న సర్వీస్ రోడ్డుపై వాహనాల ప్రవేశం నిషేధించడమైనది. ఆ వాహనములు మెయిన్ రోడ్డుపై ప్రయాణించవలెను.మల్కాపురం నుండి విశాఖపట్నం సిటీ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు జింక్ గేటు నుండి మింది మీదుగా బిహెచ్‌పివి వద్ద ఎన్ హెచ్ చేరుకొని విశాఖపట్నం సిటీ వైపు ప్రయాణించవలెను.పాత గాజువాక వద్ద జరుగనున్న సాంస్కృతిక కార్యక్రమాలకు వచ్చే ప్రజలు తమ వాహనములను లంక గ్రౌండ్‌లో పార్కింగ్ చేసుకుని స్టేజీల వద్దకు చేరుకోవలెను.పాత గాజువాక నుండి హైస్కూల్ రోడ్ జంక్షన్ మధ్య జరుగనున్న సాంస్కృతిక కార్యక్రమాలకు వచ్చే ప్రజలు తమ వాహనములను జింక్ గేటు వద్ద పార్కింగ్ చేసుకోవలెననీ విశాఖ ట్రాఫిక్ ఏసిపి ఎం శ్రీనివాసరావు తెలిపారు.

## విశాఖపట్నంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పిజిఆర్ఎస్ )కు 130 ఫిర్యాదులు స్వీకరణ




**విశాఖపట్నం సిటీ , మే 11 ( మనం న్యూస్ ) :** ప్రతి సోమవారం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక () కార్యక్రమంలో ఈ రోజు 130 ఫిర్యాదులు స్వీకరించబడినవి. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత భాగ్చి, ఐపీఎస్ గారు ప్రత్యక్షంగా నగర పోలీస్ సమావేశ మందిరంలో హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. నగర సబ్-డివిజన్ ఏసీపీలు, పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని ఫిర్యాదులను స్వీకరించారు. ఈ రోజు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి 130 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను లిఖితపూర్వకంగా పోలీస్ కమిషనర్ గారికి సమర్పించారు. కమిషనర్ గారు ఫిర్యాదులను పరిశీలించి, ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే మాట్లాడి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో వచ్చిన ఫిర్యాదులు ప్రధానంగా కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్యాభర్తల గొడవలు, మోసాలకు సంబంధించినవి అలాగే సివిల్ కేసులకు సంబంధించినవి ఉన్నాయి.

## మాస్టర్‌ప్లాన్ రహదారుల నిర్మాణం వేగవంతం

**విశాఖపట్నం , మే 11 ( మనం న్యూస్ ) :** విమానాశ్రయాన్ని అనుసంధానిస్తూ చేపట్టిన మాస్టర్‌ప్లాన్ రహదారుల నిర్మాణం అనుకున్న సమయంలోగా పూర్తిచేయడానికి పనులు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ సూచించారు. కమిషనర్ తేజ్‌భరత్, సీఈ వినయకుమార్‌లతో కలిసి సోమవారం ఆయన నేరెళ్లవలస-తాళ్లవలస రహదారి పనులను పరిశీలించారు. పనులు వేగంగా చేసే క్రమంలో నాణ్యతకు తిలోదకాలు ఇస్తే సహించేది లేదని సిబ్బందిని హెచ్చరించారు. రాజీ లేకుండా పూర్తి నాణ్యతతో పనులు పూర్తి చేయాలన్నారు. తొలుత ఏడు మాస్టర్‌ప్లాన్ రహదారులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకోవగా ఇప్పటివరకు మూడు రోడ్లు పూర్తయ్యాయని, మిగిలిన రహదారులు జూన్‌లో పూర్తిచేస్తామని వారు తెలిపారు.

### కాళ్ల పారాయణి ఆరక ముందే

# యువతి బలవన్మరణం

## భర్త వేధింపులే కారణమా ?



**విశాఖ క్రైమ్ , మే 11 ( మనం న్యూస్ ) :** విశాఖ సిటీ పరిధిలోని రేసపువానిపాలెంలో హృదయాలను కలిచివేసే విషాద ఘటన చోటుచేసుకుంది. పెళ్లైన కేవలం నెలన్నర రోజుల్లోనే ఓ నవవధువు ప్రాణాలు తీసుకోవడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబ కలహాలు, భర్త వేధింపులే ఈ దారుణానికి కారణమని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన రొప్ప సోమేశ్వరరావు, తేజశ్రీలకు కొద్ది రోజుల క్రితమే పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వివాహం అనంతరం వారు విశాఖలోని రేసపువానిపాలెంలో నివాసం ఉంటూ కొత్త జీవితాన్ని ప్రారంభించారు. బయటకు సంతోషంగా కనిపించిన ఈ దాంపత్య జీవితంలో కొద్ది రోజులకే విభేదాలు మొదలైనట్లు తెలిసింది. సోమేశ్వరరావు నగరంలోని మహిళల వసతి గృహం నిర్వహిస్తున్నాడు. అక్కడికి వచ్చే కొంతమంది మహిళలతో అతడు అనుచిత సంబంధాలు కొనసాగిస్తున్నాడని తేజశ్రీ గుర్తించినట్లు సమాచారం. ఈ విషయంపై భార్యాభర్తల మధ్య తరచూ వాగ్వాదాలు జరిగేవని పొరుగువారు చెబుతున్నారు. ఆ తరువాత తేజశ్రీపై భర్త మానసికంగా, శారీరకంగా వేధింపులకు పాల్పడినట్లు మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తనకు జరుగుతున్న ఇబ్బందుల



గురించి తేజశ్రీ తన తల్లిదండ్రులకు కూడా తెలియజేసినట్లు తెలిసింది. అయితే కొత్తగా పెళ్లైన వారిలో ఇలాంటి చిన్న చిన్న గొడవలు సహజమేనని భావించి ఆమెకు ధైర్యం చెప్పినట్లు సమాచారం. కానీ రోజురోజుకూ వేధింపులు ఎక్కువ కావడంతో తీవ్ర మనస్తాపానికి గురైన తేజశ్రీ చివరకు బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న మూడవ పట్టణ పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విచారణ చేపట్టారు. భర్త సోమేశ్వరరావుపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకుని న్యాయస్థానం ఎదుట హాజరుపరిచిన అనంతరం నిర్బంధానికి తరలించారు. పెళ్లైన కొద్ది రోజులకే ఓ యువతి ప్రాణాలు కోల్పోవడం రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## జ్వరాల విజృంభణ..ఏరియా ఆస్పత్రికి రోగుల తాకిడి



**చింతపల్లి , మే 11 ( మనం న్యూస్ ) :** చింతపల్లి పరిధిలోని గ్రామాల్లో జ్వరాలు విజృంభిస్తున్నాయి. వాతావరణంలో మార్పుల కారణంగా పలు గిరిజన గ్రామాల్లో వ్యాధులు ప్రబలుతున్నాయి. దీంతో స్థానిక ఏరియా ఆస్పత్రికి రోగుల తాకిడి భారీగా పెరిగింది. 20 రోజులుగా ఏరియా ఆస్పత్రికి రోగులు అధిక సంఖ్యలో వస్తున్నారు. వార్డులు జ్వర బాధితులతో నిండిపోయాయి. పడకలు సరిపడక ఒక మంచంపై ఇద్దరు రోగులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. జిల్లాలో ప్రస్తుతం ఎపిడమిక్(వ్యాధులు) సీజన్ ప్రారంభమైంది. ఈ సీజన్‌లో గిరిజన గ్రామాల్లో మలేరియా, వైరల్, టైఫాయిడ్, డెంగ్యూతో పాటు అతిసార వ్యాధులు ప్రబలడం సాధారణం. ప్రస్తుతం వేసవి అయినప్పటికీ ప్రతి రోజూ ఉదయం మంచు, మధ్యాహ్నం ఎండ, సాయంత్రం వర్షం కురుస్తోంది. దీంతో వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. గతంలో పోల్చుకుంటే మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు పెరుగుతున్నాయి. రెండు రోజుల క్రితం చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయతీ సింగవరం గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థి కిముడు దయాకర్ మలేరియాతో మృతి చెందాడు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో మార్చి నుంచి 3,768 మంది జ్వర బాధితులకు రక్త పరీక్షలు నిర్వహించగా, 34 మందికి మలేరియా పాజిటివ్ వచ్చింది. ఇద్దరు ఐదేళ్లలోపు చిన్నారులకు మలేరియా వచ్చింది. 3,067మందికి పరీక్షలు నిర్వహించగా, 53 మందికి టైఫాయిడ్ నిర్ధారణ అయింది. అయితే వైరల్ జ్వరాలతో ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య అత్యధికంగా వుంది. ప్రస్తుతం ప్రతి రోజూ ఏరియా ఆస్పత్రికి 500 మందికి పైగా రోగులు చికిత్స కోసం వస్తున్నారు. వార్డుల్లో 50 నుంచి 60 మంది జ్వర బాధితులు ఇన్‌పేషెంట్లుగా ఉంటున్నారు. దీంతో పాటు అతిసార బాధితులు కూడా ఏరియా ఆస్పత్రికి వస్తున్నారు.

**రెండు మండలాల ప్రజలకు ఆధారం**

చింతపల్లి, జీకేవీధి మండలాలకు స్థానిక ఏరియా ఆస్పత్రి ఒక్కటే ఆధారం. రెండు మండలాల్లో 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న రోగులతో పాటు జి.మాడుగుల, కొయ్యూరు మండలాల సరిహద్దు గ్రామాల గిరిజనులు చికిత్స కోసం చింతపల్లి ఏరియా ఆస్పత్రిని ఆశ్రయిస్తున్నారు. చింతపల్లి ఏరియా ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా స్థాయి పెంచినప్పటికి తగినన్ని సదుపాయాలు అందుబాటులో లేవు. నూతన భవనాల నిర్మాణాలు పూర్తికాలేదు. దీంతో సుమారు 20 ఏళ్ల క్రితం ఆస్పత్రి అవసరాల కోసం నిర్మించిన భవనంలోనే సర్దుకుంటూ వైద్యులు రోగులకు చికిత్స అందిస్తున్నారు. ఆస్పత్రిలో కేవలం 50 పడకలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. దీంతో రోగుల తాకిడి పెరిగిన సమయంలో ఒకే బెడ్‌లో ఇద్దరిని పడుకోబెట్టి చికిత్స అందించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రస్తుతం ఆస్పత్రిలోని వార్డులు రోగులతో నిండిపోయాయి.

**కానరాని ప్రత్యేక వైద్య శిబిరాలు**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గిరిజన గ్రామాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం లేదు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు వైద్యుల్లో ఒకరు ఆస్పత్రి ఓపీలో ఉంటే మరో వైద్యాధికారి గ్రామాలను సందర్శించి ప్రత్యేక వైద్యశిబిరాలను ఏర్పాటు చేసేవారు. నెలలో పీహెచ్‌సీ పరిధిలో 18 ప్రత్యేక వైద్యశిబిరాలను ఏర్పాటు చేసేవారు. వారపు సంత జరిగే ప్రాంతంలోనూ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసేవారు. గత వైసీపీ ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని అమలులోకి తీసుకొచ్చి ప్రత్యేక వైద్యశిబిరాలను పక్కన పెట్టింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వైద్య ఆరోగ్యశాఖలో మార్పురాలేదు.

# విశాఖ జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలపాలి

## - కేపీఐ, పబ్లిక్ పర్సెప్షన్, పీజీఆర్ఎస్, స్వర్ణవార్డు - స్వర్ణగ్రామ సేవలపై దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్నం , మే 11 ( మనం న్యూస్ ) :** విశాఖపట్టణం జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలపాలని, దానికి ప్రత్యేక కార్యాచరణ, విజన్ తో కూడిన కృషి అవసరమని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పేర్కొన్నారు. కేపీఐ(కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్), పబ్లిక్ పర్సెప్షన్, పీజీఆర్ఎస్, స్వర్ణవార్డు–స్వర్ణగ్రామ సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లా ప్రగతి సాధనలో సరికొత్తగా ఆలోచించి ముందుకు సాగాలని హితవు పలికారు. ఈ నెల 7, 8వ తేదీల్లో నిర్వహించిన 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో చర్చించిన అంశాలు, ప్రభుత్వం నిర్దేశించిన ప్రాధాన్యతలు, అమలు చేయాల్సిన కార్యాచరణపై జిల్లా అధికారులతో సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఆయన సమావేశం నిర్వహించి, పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్వో ఎం. విశ్వేశ్వర నాయుడు భాగస్వామ్యమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లా ఇప్పటికే పలు రంగాల్లో రాష్ట్రంలో ముందంజలో ఉందని, మరికొన్ని కీలక అంశాల్లో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జీడీడీపీ, తలసరి ఆదాయంలో ప్రథమ స్థానంలో ఉందని, పబ్లిక్ పర్సప్షన్ లో ద్వితీయ స్థానం, కేపీఐ సాధనలో నాలుగో స్థానంలో ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వం విశాఖకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, దాన్ని గుర్తించి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని, జిల్లా, నియోజకవర్గాల వారీగా పబ్లిక్ పర్సెప్షన్ వివరాలను విశ్లేషించి ప్రజల్లో అసంతృప్తి కలిగించే అంశాలపై తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు.విజన్ యూనిట్ల ఏర్పాటు, వాటి సమర్ధ వినియోగంపై ప్రత్యేక చొరవ చూపాలని, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి యూనిట్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కేపీఐ లో 100 శాతం లక్ష్య సాధనకు ప్రతి శాఖ కట్టుబడి పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఫిర్యాదుపై జిల్లా స్థాయి అధికారులకు పూర్తి అవగాహన ఉండాలన్నారు. గత ఏడాది కాలంలో వచ్చిన ఫిర్యాదులను విశ్లేషించుకొని తదుపర చర్యలు చేపట్టాలన్నారు. గడిచిన మూడు నెలల కాలంలో ఫిర్యాదుల పరిష్కారంలో





ఆశించిన ఫలితాలు రాలేదని, రీ–ఓపెన్ అయిన ఫిర్యాదులపై సంబంధిత ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు.ప్రభుత్వ పథకాలు, అధికార యంత్రాంగ సేవలపై ప్రజలు సంతృప్తి చెందేలా వ్యవహరించాలని, అధికారుల నిర్లక్ష్యం ఏ మాత్రం సహించబోమన్నారు. వ్యవసాయం, వైద్యం, గృహ నిర్మాణం, సంక్షేమం, ఇరిగేషన్ తదితర రంగాల్లో నాణ్యమైన సేవలు అందించాలన్నారు. తరచూ వైద్య శిబిరాలు నిర్వహించి వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ వసతి గృహాల్లో మెరుగైన పరిస్థితులు కనిపించాలన్నారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, జలజీవన్ మిషన్, అమృత్–2.0 పనులను గృహనిర్మాణ లేఅవుట్లతో అనుసంధానం చేసి వేగవంతం చేయాలని ఆదేశి ంచారు. గృహ నిర్మాణ లేఅవుట్లలో అవసరమైతే జీవీఎంసీ ద్వారా కూడా తాగునీటి సరఫరా చేయాలని సూచించారు. ట్రై జంక్షన్ వద్ద టిడ్కో ఇళ్ల పనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని, గంగవరం పోర్ట్ రోడ్డు ఏర్పాటులో సంబంధిత అధికారులు చొరవ చూపాలని చెప్పారు. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్, పీఎం సేతు, జలధార వంటి పథకాల అమలులో విశాఖ జిల్లా రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. పీఎం కుసుమ్ కింద అర్హులైన లబ్ధిదారులకు 100 శాతం సౌరయూనిట్ల ఇన్‌స్టాలేషన్ పూర్తిచేయాలని సూచించారు.

**అదే ఉత్సాహంతో విశాఖను నెం.1గా నిలపాలి...**

స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో స్పెషల్ ఆఫీసర్లు భాగస్వామ్యం కావాలని, స్వచ్ఛ పథం కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని చెప్పారు. వేసవి తాపం నుంచి ప్రజలకు ఉపశమన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ప్రవేశాల పెంపుపై దృష్టి సారించాలని చెప్పారు. పబ్లిక్ పర్సెప్షన్‌లో రాష్ట్రంలో విశాఖ జిల్లా ద్వితీయ స్థానంలో ఉండటం హర్షణీయమని, అదే ఉత్సాహంతో అన్ని రంగాల్లో విశాఖను నంబర్–1గా నిలపాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. స్కిల్ సెన్సెస్ సమగ్ర సర్వేను వేగవంతం చేయాలని, నైపుణ్య యాప్ సేవలను విస్తరించాలని ఆదేశించారు. కౌశలం, కుసుమ్, సంజీవని పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పా రు. వాట్సాప్ గవర్నెన్స్, ఆర్‌టీజీఎస్ టూల్స్ వినియోగంపై అవగాహన పెంచాలని, ఈ–ఆఫీస్ విధానాన్ని తప్పని సరిగా అమలు చేయాలని చెప్పారు. ఇకపై ఫిజికల్ సంత కాలకు బదులుగా ఈ–ఆఫీస్ విధానాన్ని వినియోగిం చాలని ఆదేశించారు. ప్రభుత్వ భవనాల నిర్మాణాలు, కొత్త ప్రాజెక్టుల గుర్తింపు, యారాడ బీచ్ వద్ద పర్యాటక ప్రాజెక్టులు, ఎకనామిక్ టౌన్‌షిప్‌ల ఏర్పాటుపై అధికారులు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు, నిధుల వినియో గంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిర్ణీత సమయంలో కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్వో ఎం. విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా అర్జీలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలి : జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి

## - పబ్లిక్ గ్రీవెన్స్‌లో 62 ఫిర్యాదులు స్వీకరణ

**శ్రీకాకుళం , మే 11 ( మనం న్యూస్ ) :** ప్రజల నుంచి అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించి, ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 62 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీపై సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని చట్టప్రకారం విచారణ జరిపి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ఫిర్యాదుల పట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని




ఆదేశించారు.అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే విచారణ ప్రారంభించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశిం చారు. పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో పౌర సంబంధాలు, కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, మోసపూరిత కేసులు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 62 ఫిర్యాదులు అందాయి.

ఆయా ఫిర్యాదులపై సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలకు సంబంధించిన సమగ్ర నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# నేడు మండలంలో ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు



**మాడుగుల , మే 11 ( మనం న్యూస్ ) :** మాడుగుల మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు, చేపట్టనున్న పలు కార్యక్రమాలకు మంగళవారం శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేస్తారని ఎమ్మెల్యే కార్యాలయం సోమవారం తెలిపింది. దీనిలో భాగంగా ఉదయం 09:30 గంటలకు మాడుగుల మండలం తాటిపర్తి పంచాయతీ కాశీపురం గ్రామంలో రామాలయం భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారు. అనంతరం 10 గంటలకు తాటిపర్తి పంచాయతీ కాశీపురం గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేస్తారు. తదుపరి మాడుగుల మండలం కింతలి గ్రామం లో సహకార సంఘ భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారు. అనంతరం కింతలి వల్లపురం గ్రామంలో నిర్మించిన సిసి రోడ్లును ప్రారంభిస్తారు. అనంతరం ఆవురువాడ పంచాయతీ ఏవీరనారాయణం గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభిస్తారు. అలాగే ఎల్ పొన్నవోలు గ్రామంలో రామాలయం నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తారు. మధ్యాహ్నం గంటలకు ఎల్ పొన్నవోలు పంచాయతీ నరసయ్య పేట గ్రామంలో సిసి రోడ్ల ప్రారంభత్సవశీ చేస్తారు. మధ్యాహ్నం 03:00 గంటలకు మాడుగుల మండలం చింతలూరు గ్రామం లో, ఫిష్ ట్యాంక్, సిసి రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారు. సాయంత్రం 04:00 గంటలకు మాడు గుల మండలం గౌటివాడ అగ్రహారం గ్రామంలో సిసి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. కాబట్టి కూటమి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# గిరిజన గర్భిణీల రక్తహీనత నివారణకు పోషకాహార సప్లిమెంట్ల పంపిణీ

## హెచ్‌పీ శక్తి మహిళా సంఘం ఆధ్వర్యంలో 150 మందికి ఉచిత పంపిణీ

**గూడెంకొత్తవీధి , మే 11 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన గర్భిణీ మహిళల్లో రక్తహీనత సమస్య అధికంగా ఉందని, సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి - శిశు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని హెచ్‌పీ శక్తి మహిళా సంఘం అధ్యక్షురాలు రేవతి పేర్కొన్నారు. గూడెంకొత్తవీధి మండలంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం హెచ్‌పీ శక్తి మహిళా సంఘం ఆధ్వర్యంలో గిరిజన గర్భిణీలు, బాలింతలకు పోషకాలతో కూడిన పోషకాహార సప్లిమెంట్లను ఉచితంగా పంపిణీ చేశారు. భారత ప్రభుత్వం గుర్తింపు పొందిన ఈ పోషకాహార పదార్థాలను గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో తమ సంఘం ద్వారా ఉచితంగా అందిస్తున్నట్లు రేవతి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ప్రసవ సమయంలో అనేక మంది మహిళలు తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్నట్లు వివిధ నివేదికలు వెల్లడిస్తున్నాయని, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని గర్భిణీలకు మెరుగైన పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ఈ



కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె చెప్పారు. ఇటీవల కాలంలో అల్లూరి జిల్లాలో నవజాత శిశువుల మరణాలు అధికంగా నమోదవుతున్నాయని, వాటిని పూర్తిగా నివారించాలంటే కౌమార దశ నుంచే యువతులు, మహిళలు, గర్భిణీలు తగిన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో గిరిజన గర్భిణీలు, బాలింతలకు పోషకాహార సప్లిమెంట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గూడెంకొత్తవీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 150 మంది గిరిజన గర్భిణీలు, బాలింతలకు పోషకాహార పదార్థాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రుశశ్రీ, హెచ్‌పీ శక్తి మహిళా సంఘం సభ్యులు అరుణ, కాంచన తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన మహిళ పోలీసు స్టేషన్ డీఎస్పీ

**శ్రీకాకుళం , మే 11 ( మనం న్యూస్ ) :** శ్రీకాకుళం మహిళ పోలీసు స్టేషన్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.భాస్కర్ రెడ్డి సోమవారం శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి,ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, డీఎస్పీ ఎన్. భాస్కర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి, మహిళల భద్రతకు ప్రాధాన్యత



ఇస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. కుటుంబ, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులను సత్వరంగా స్వీకరించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటూ బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు.

# కింతలి పిఏసిఎస్ నూతన భవన నిర్మాణానికి శ్రీకారం

## నేడు శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే బండారు

**మాడుగుల , మే 11 ( మనం న్యూస్ ) :** మండలంలోని కింతలి వ్యవసాయ పరపతి సంఘం (పిఏసిఎస్) కార్యకలాపాలకు మరింత ఊతం ఇచ్చేందుకు నూతన భవన నిర్మాణానికి రంగం సిద్ధమైంది. సుమారు 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ సంఘ భవనానికి మంగళవారం (మే 12) ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు, డీసీసీబీ సీఈఓ వర్మ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, పెద్దేరు జలాశయ చైర్మన్ అద్దిపల్లి జగ్గారావులతో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ మండల పార్టీల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని భవన నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా సొసైటీ పరిధిలోని పొంగలిపాక, కింతలి, కింతలి వల్లపురం,




ఆవురువాడ, ఎల్. పొన్నవోలు, జాలంపల్లి గ్రామాల రైతు సోదర సోదరీమణులు, మండలంలో గల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు సహకార సంఘాల సిబ్బంది అందరూ నిర్ణీత ముహూర్త సమయానికి హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు ఒక ప్రకటనలో కోరారు.

# అక్రమ నాటు సారా స్వాధీనం - నిందితుడు రిమాండ్‌కు తరలింపు



**గొలుగొండ , మే 11 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండలం, జోగంపేట గ్రామం సమీపంలోని చిట్టింపాడు జంక్షన్ వద్ద నిర్వహించిన తనిఖీలలో ఓలంపర్తి రాజు, వయస్సు 33 సంవత్సరాలు, చిడిగుమ్మల గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద నుంచి సుమారు 5 లీటర్ల అక్రమ నాటు సారాను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అతనిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి గౌరవ న్యాయమూర్తి గారి ఎదుట హాజరుపరచగా, నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించబడింది.

# జిల్లా కలెక్టర్‌కు జిల్లా అధికారుల ఘన సన్మానం

**అనకాపల్లి , మే 11 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో మే 7 మరియు 8 తేదీలలో నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో వివిధ కీలక పనితీరు సూచికలు మరియు ఇతర ప్రమాణాల్లో అనకా పల్లి జిల్లా ప్రథమ స్థానం సాధించడం పట్ల జిల్లా అధికార యంత్రాంగం హర్షం వ్యక్తం చేసింది. జిల్లా అభివృద్ధి, పరిపాలనలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ ని జిల్లా అధికారులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషితో ముందుకు సాగిన అన్ని శాఖల



అధికారుల సమన్వయం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ఇదే స్ఫూర్తితో మరింత కృషి కొనసాగిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, రోడ్లు భవనాలు ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.సాంబశివరావు, ముఖ్య ప్రణాళిక అధికారి రామారావు, డెప్యూటీ సిఈఓ రాజ్ కుమార్, డి.ఆర్.డి.ఎ పీడి శచీ దేవి, వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు ఎం అశాదేవి, డ్వామా పీడీ నిర్మలా దేవి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత

## బాధితులకు 7 రోజుల్లోపు న్యాయం చేయాలి : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి , మే 11 ( మనం న్యూస్ ) :** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వారికి భరోసా కల్పించడమే లక్ష్యంగా అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా బాధితుల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నేటి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 65 ఫిర్యాదు లను స్వీకరించారు. వీటిలో ప్రధానంగా: భూ తగాదాలు మరియు ఆస్తి సంబంధిత వివాదాలు. కుటుంబ కలహాలు మరియు భార్యాభర్తల మధ్య వేధింపులు. ఇతర ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన వివిధ పౌర సమస్యలు.



ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణమే చర్యలు చేపట్టాలని ఈ క్రింది ఆదేశాలు జారీ చేశారు:ప్రతి ఫిర్యాదుపై 7 రోజుల్లోపు సమగ్ర విచారణ పూర్తి చేసి, బాధితులకు న్యాయం చేయాలి.ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా, కేవలం వాస్తవాల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బాధితులకు తమ ఫిర్యాదుపై చేపట్టిన చర్యల గురించి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ వారిలో నమ్మకాన్ని పెంపొందించాలి. విచారణ అనంతరం తీసుకున్న చర్యలకు సంబంధించిన పూర్తి నివేదికను తప్పని సరిగా జిల్లా కార్యాలయానికి సమర్పించాలి. "ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన న్యాయం అందించడమే పోలీసు యంత్రాంగం ప్రధాన బాధ్యత. ముఖ్యంగా మహిళ లను మోసగించే వారిపై కఠినంగా వ్యవహ రిస్తాం. ప్రజా సమస్యల పరిష్కారంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి. డీఎస్పీ జీ.ఆర్.ఆర్ .మోహన్, సీఐ సేనం రమేష్, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చిట్టం పాడు గ్రామానికి రోడ్డు సౌకార్యం కల్పించాలి

## రోడ్డు లేక ప్రజలకు ఎదురౌతున్న జీవన్మరణ సమస్యలు..తక్షణమే పంచాయితీ ప్రత్యేక అధికారి చర్యలు చేపట్టాలి

**అనంతగిరి , మే 11 ( మనం న్యూస్ ) :** మండలంలో టోకూరు పంచాయితీ పలు గ్రామాలలో సరి అయిన రోడ్డు సౌకార్యం లేక ఆయా గ్రామ ప్రజలు అభివృద్ధికి ఆమడ దూరంలో మొగ్గుచున్న పరిస్థితిలో రవాణా సదుపాయం అందాక దూరంగా జీవిస్తున్న పరిస్థితి గ్రామ ప్రజలకు గోచరించింది.చిట్టంపాడు గ్రామ ప్రజలు అయితే గృహ నిర్మాణానికి కావలసిన ముడి సరుకులు రవాణా నోచుకోక ఇబ్బందులు పడుచున్నారు రాయవలస నుండి మెట్ట దిగువన 700 మీ దూరంలో చిట్టంపాడు గ్రామ రోడ్డు అస్త వ్యస్తంగా అధ్వానా పరిస్థితిలో ఉంది కనీసం ద్విచక్ర వాహనాలు కాదుగదా పాదాచారులు నడవడానికి కష్టతరంగ ఉందని ఆరోగ్య అత్యవసర పరిస్థితిలో ఎటువంటి రవాణాసదుపాయం లేక గ్రామంలో రోగులు గర్భిణీ స్త్రీలు జీవన్మరణ పరిస్థితి ఏర్పడుతుందని అలాగే నందనపురం కొత్తవలస గ్రామంలో స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరం అయిన ఇప్పటికి రోడ్డు మార్గంలో లేక అడవి మృగంలా బ్రతుకుతున్నాపరిస్థితి ఎంతోమంది సర్పంచ్ లు,అలాగే ప్రభుత్వాలు మారిన పంచాయితీ చివరాగ్రామాలు బ్రతుకు మారలేదని ప్రజలు వాపోవుతున్నారు పంచాయితీ లో అనేక గ్రామాలకు బలియగుడ, బొరిబోరివలస,బాగ్మరవలస వయా సీసాగూడ నుండి టోకూరు రోడ్డ



పరిస్థితి ఉందని పుల్లమామిడి నుండి బలియగూడ రోడ్డు అయితే పైన పటారం లోన లొటారంలా ఎండకే రోడ్డు వర్షాకాలంలో పొలం తలపించిన కంటి తుడుపుచర్యలతో చేతులు దులుపుకున్న పంచాయితీ పాలకులు మాటల్లో మాత్రం అభివృద్ధి మంత్రం జపిస్తుండడం ఆచార్యానికి గురించేస్తుంది. ఇప్పటి కైనా పంచాయితీ ప్రత్యేక అధికారి, పీడీఓ చొరవ తీసుకుని రోడ్లనిర్మానపై దృష్టిపెట్టి పంచాయితీ అభివృద్ధికి సహకారించాలని ప్రజల తోపాటు తెలుగుదేశం కార్యకర్తలు గ్రామస్థులు చంద్రన్న అప్పన్న సన్యాసిరావు కోరుచున్నారు

# కేజీహెచ్ లో ఎఫ్ఎన్ఏసి గది ప్రారంభం

**విశాఖపట్నం , మే 11 ( మనం న్యూస్ ) :** మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఉన్న కింగ్ జార్జ్ ఆసుపత్రి లోని సీఎస్ఆర్ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేసిన కొత్త ఎఫ్ ఎన్ ఎ సి గది (రూమ్ నెం.43) ను ఘనంగా ప్రారంభించారు.ఈ నూతన గదిని కింగ్ జార్జ్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. ఐ. వాణి మరియు ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎస్.ఎన్. సంధ్యాదేవి మరియు కింగ్ జార్జ్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ బి.వి. రమణ , సంయుక్తంగా ప్రారంభించారు.పాథాలజీ విభాగం ఆధ్వర్యంలో, విభాగాధిపతి డా. జి. పార్వతి పర్యవేక్షణలో ఈ ఎఫ్ ఎన్ ఏ సి గది నిర్వహించబడనుంది. ఎఫ్ ఎన్ ఏ సి పరీక్ష ద్వారా శరీరంలో ఉన్న గడ్డలు, వాపులు లేదా ఇతర అసాధారణ మార్పులను సూక్ష్మ సూదితో నమూనా తీసి పరీక్షిస్తారు. ఈ పరీక్ష ద్వారా క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం ఉంటుంది.రోగులకు మరింత మెరుగైన నిర్ధారణ సేవలు అందించేందుకు ఈ నూతన గది ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా పాథాలజీ విభాగంలో వేగవంతమైన ఖచ్చితమైన పరీక్షల నిర్వహణకు ఇది సహాయపడనుంది.ఈ సందర్భంగా పాథాలజీ విభాగాధిపతి డా. జి. పార్వతి మాట్లాడుతూ, ఆసుపత్రి పరిపాలన అందిస్తున్న ప్రోత్సాహం సహకారం వల్లే రోగుల సేవల అభివృద్ధికి ఈ కార్యక్రమం సాధ్యమైందని తెలిపారు. భవిష్యత్తులో కూడా రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు పాథాలజీ విభాగం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# నేడు హనుమాన్ జయంతి వేడుకలు



**మాడుగుల , మే 11 ( మనం న్యూస్ ) :** హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం వాడవాడలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దానిలో భాగంగా మాడుగుల గాంధీ పార్క్ వద్ద గల విజయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు అభ్యర్థులతో పాటు హుకుంపేట ములకలపల్లి మహిళా బృందాలు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహణ ప్రతినిధి నాగోజీ శ్రీనివాసరావు తెలిపారు. అలాగే జగ్గన్న చావిడి వద్ద గల ఆంజనేయ స్వామి ఆలయంలో కూడా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహక ప్రతినిధి అప్పాన సత్యం తెలిపారు. దీంతోపాటు మాడుగులలో పలుచోట్ల గల ఆంజనేయ స్వామి ఆలయాల్లోనూ సీతారామ స్వామి వారి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు. మండలంలో గల వివిధ గ్రామాల్లో కూడా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు.

# మహిళ తలుచుకుంటే ఏమైనా సాధించవచ్చు



**లావేరు , మే 11 ( మనం న్యూస్ ) :** మహిళా శక్తి నారీమణి తలుచుకుంటే ఏమైనా సాధించవచ్చని నిరూపించింది స్థానిక సుభద్రాపురం హైవే జంక్షన్ వద్ద శ్రీ లక్ష్మీ మహిళా పొట్టకూటి కోసం తాటికాయలను కొట్టి అమ్ముతుంది తన భర్త తెచ్చిన తాటికాయలను ప్రతి సంవత్సరం వేసవికాలంలో దాహం తీర్చే విధంగా తక్కువ ధరకు వినియోదారులకు అమ్ముతుంది కత్తితో తాటికాయ సున్నితంగా నరికి ముంజలు తీసి అమ్ముతూ ఉంటాది ఈమెను చూసి తోట మహిళలు కృతజ్ఞతలు తెలిపారు ఏది ఏమైనప్పటికీ మహిళా శక్తి తలుచుకుంటే ఈ భూమి మీద సాధించనిది ఏమీ లేదని ఈమె నిరూపించింది

# దళితల భూములపై పెత్తందారుల పెత్తనం...!!

## -ఆక్రమణ కు ప్రయత్నం
## - గండిగుండంలో ఉద్రిక్తత






**ఆనందపురం , మే 11 ( మనం న్యూస్ ) :** విశాఖ జిల్లా ఆనందపురం మండలం గండిగుండం గ్రామంలో కోర్టు పరిధిలో ఉన్న సర్వే నంబర్ 238-1 దళితులకు సంబంధించిన భూమిపై పెత్తందారుల ఆక్రమణ యత్నం ఉద్రిక్తతకు దారితీసింది. స్థానికుల ఆరోపణల ప్రకారం. అక్కడి మాజీ సర్పంచ్ గంర్రెడ్డి శ్రీనివాస, అతను అనుచరుడు వద్దాది వెంకటేష్ ఆధ్వర్యంలో కొంతమంది రౌడీ మూకలను, మహిళలను అక్కడికి తీసుకువచ్చి టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేసి భూమి వద్దే కూర్చో బెట్టినట్లు సమాచారం. పెందుర్తి, అక్కిరెడ్డిపాలెం పరిసర ప్రాంతాల నుంచి దళిత మహిళలను తీసుకువచ్చి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. "దళాయి పోలిపల్లి వారసులం" అంటూ పెద్ద ఎత్తున మహిళలు అక్కడికి చేరుకున్నారు. అడ్డుకు నేందుకు ప్రయత్నించిన వారిని తోసిపుచ్చుతూ భూమి వద్దే టెంట్లు వేసుకుని కూర్చున్న పరిస్థితి నెలకొంది. కోర్టు పరిధిలో ఉన్న భూమిపై ఇలాంటి చర్యలు చట్టవిరుద్ధమని స్థానికులు పేర్కొంటున్నారు. బాధిత దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని, భూ ఆక్రమణ యత్నాలను అడ్డుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. దీంతో ఆ గ్రామంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ సర్పంచ్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలోనే ఈ ఆక్రమణల పర్వానికి తెరలేపినట్లు స్థానిక దళితులు పేర్కొంటున్నారు.

# ప్రభుత్వ విద్యావ్యవస్థలో నవశకం

## - పదో తరగతి ఫలితాల్లో అద్భుతమైన ఫలితాలు
## - మంత్రి నారా లోకేష్ వ్యూహాత్మక ప్రణాళికే ఈ విజయానికి కీలకం
## - గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
## - 13 మంది విద్యార్థులను అభినందించిన మంత్రి



**టెక్కలి , మే 11 ( మనం న్యూస్ ) :** ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర విద్యా చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. సోమవారం టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో, అత్యుత్తమ మార్కులు సాధించిన 13 మంది విద్యార్థులను ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన వెంటనే రూపొందించిన 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక' అద్భుత ఫలితాలను ఇచ్చింది. పరీక్షల ముందు విద్యార్థులను సన్నద్ధం చేయడంలో ఈ వ్యూహం కీలక పాత్ర పోషించింది. కార్పొరేట్ సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యార్థులు ర్యాంకులు సాధించడం, రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాల పట్ల తీసుకుంటున్న శ్రద్ధకు నిదర్శనం అన్నారు,

విద్యాశాఖలో ప్రవేశపెట్టిన వినూత్న మార్పులు మరియు పారదర్శకమైన విధానాల వల్ల నేడు విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా లభించింది. క్రమశిక్షణతో చదివి తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు నియోజకవర్గానికి మంచి పేరు తెచ్చిన ప్రతి విద్యార్థిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఈ ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, అధికారులు, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అపారిశుద్ధ్యంతో అడుగడుగునా అవస్థలు

## - కంపు కొడుతున్న గ్రామాలు ..?
## - కానరాని స్వచ్ఛ రథాలు..!!
## - అధికారుల పాలనలో అవస్థలు..?
## - ప్రభుత్వ లక్ష్యాలు, ఆదేశాల పట్ల అధికారుల నిర్లక్ష్యం..!

**చోడవరం , మే 11 ( మనం న్యూస్ ) :** చోడవరం మేజర్ పంచాయతీ తో పాటు మండలంలోని 32 గ్రామపంచాయతీలు అధికారుల పాలనలో అపారిశుధ్యంతో, ... చెత్త కంపు కొడుతూ అవస్థల పాలవుతున్నాయిని స్థానికులు మహిళలు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే, అధికారులు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛ రథాల డీజిల్, నిర్వహణ ఖర్చులు అధికారుల జేబులో వేసుకుంటూ పారిశుద్ధ్యం - ప్రజారోగ్యం పెడచెవిన పెడుతున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ భారత్ లక్ష్యంతో మండలానికి కేటాయించిన స్వచ్ఛ రథాలు, తడి పొడి చెత్త వాహనాలు మెకానిక్ షెడ్డులకే పరిమితమయ్యాయి గాంధీ




గ్రామం పంచాయతీకి విడుదలైన తడి పొడి చెత్త నూతన వాహనం, కనీసం టైర్లు కూడా నలగకుండానే మెకానిక్ షెడ్ లో మూలకు చేరింది. గాంధీ గ్రామంలో చెత్త బండి రాదు, పంచాయతీ ఆఫీస్ దగ్గరే ఉంటుంది, ఊరు ప్రజలందరూ తమ ఇళ్ల లో చెత్త తెచ్చి ఆ బండిలో వెయ్యండని, కార్యదర్శి చెబుతున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామం, ప్రతి ఇంటిలోనూ పనికిరాని తడి పొడి చెత్తను స్వచ్ఛ రథం, వాహనాల తో దూరంగా తరలించేందుకు ప్రభుత్వం పంచాయితీలకు వాహనాలు ఏర్పాటు చేసింది. గ్రామీణ పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ అధికారుల పర్యవేక్షణలో ప్రజారోగ్యం - పారిశుద్ధ్య నిర్వహణకు ప్రభుత్వం స్వచ్ఛతే హే సేవ కార్యక్రమం ద్వారా స్వచ్ఛ రథాలు, వాహనాలు ప్రవేశ పెట్టా రు. మండల అధికారులు, గ్రామ పంచా యితీల ప్రత్యేక అధికారుల పాలనలో పర్యవేక్షణ లోపం, నియంత్రణ కోల్పో వడంతో ప్రైవేటు ఆపరేటర్ల వినియో గంలో ఉండనే వార్తలు దావానలంలా వినిపిస్తున్నాయి. దీంతో ఎక్కడ చెత్త అక్కడే అన్నట్టు గోవాడ, గాంధీ గ్రామం, నరసయ్య పేట, గౌరీపట్నం, గవరవరం చోడవరం, పి.ఎస్ పేట, జుత్తాడ, ముద్దుర్తి తదితర గ్రామ పంచాయతీల్లో అపారిశుధ్యం రాజ్యమేలుతోందనే ఆరోపణలు న్నాయి. ప్రజారోగ్యం - పబ్లిక్ శానిటేషన్ పై మండల పరిషత్ అధికారులు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు దృష్టి సారించవల సిందిగా గ్రామస్తులు, మహిళలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఉపాధి కూలీలకు ఆన్లైన్ హాజరు రద్దు చేయాలి : గిరిజన సంఘం డిమాండ్

**అనంతగిరి , మే 11 ( మనం న్యూస్ ) :** ఉపాధి హామీ కూలీలకు ఫేసియల్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వార్యంలో బారీ ర్యాలీ,ధర్నాకార్యక్రమాలు సోమవారం ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన సంఘం కార్యాలయం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు .అనంతరం గిరిజన సంఘం మండల కార్యదర్శి సీవేరి కొండలరావు అధ్యక్షతన సభ నిర్వహించారు .

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు మాట్లాడుతూ యూపిఏ 1 ప్రభుత్వ హయంలో వామపక్షాలు ముఖ్యంగా సిపిఎం మద్దతుతో వలస కూలి అరికట్టాలని ఒక కుటుంబానికి 100 రోజులు పని గ్యారంటి 15 రోజుల లోపు కూలి చెల్లించాలి అని మంచి ఉద్దేశంతో చట్టం తీసుకు రావడం జరిగిందని కూటమి ప్రభుత్వం చట్ట సవరణ చేసి పేరు మార్పు చెయడమే కాకుండా ఫేసియల్ హాజరు విధానం తీసుకు రావడం వల్ల గిరిజన గ్రామాల్లో సరైన సెల్ సిగ్నల్ లేనందున ఉపాధి హామీ ఫేసియల్ హాజరు పడక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు పేసియల్ హాజరు విధానం రద్దు చేయాలని, కూలీలకు బకాయిలు చెల్లించాలని కోరారు ఇప్పటి కైనా ప్రభుత్వం స్పందించి ఫేసియల్ రద్దు చెయకుంటే కూలిలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని



హెచ్చరించారు అనంతరం ఎంపిడివో తాసిల్దార్ల కు వినతిపత్రం అందజేశారు ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కిల్లో మోస్య సీపీఎం నాయకులు గెమ్మెల దేవన్న గెమ్మెల భీమరాజు బాద్నయిన దేముడు చిన్నగంగులు ఉపాధి హామీ పథకం లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# మండలంలో చెత్త సేకరణకు 20 రిక్షాల పంపిణీ



మాడుగుల , మే 11 ( మనం న్యూస్ ): మండలంలోని వివిధ గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. 'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించేందుకు ప్రభుత్వం 20 రిక్షాలను మంజూరు చేసినట్లు ఎంపీడీవో కొంకి అప్పారావు సోమవారం విలేకరులకు తెలిపారు. 20 రిక్షాలను మండలం లోని పంచాయతీలకు ఎంపీడీవో పంపిణీ చేశారు. శంకరం: 4 రిక్షాలు సాగరం:3, రిక్షాలు, కే.జే.పురం:3 రిక్షాలు,డి.గొట్టివాడ: 2 రిక్షాలు, వల్లపురం, వంట్లర్లపాలెం, జి.అగ్రహారం, అవురువాడ, వీరవల్లి అగ్రహారం, వీరనారాయణం, జాలంపల్లి, ఎం.కోటపాడు: ఒక్కొక్కటి చొప్పున కేటాయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మూడు చక్రాల రిక్షాలతో పాటు తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరిం చేందుకు వీలుగా ప్రతి రిక్షాకు ఆరుడస్ట్ బిన్లను కూడా ప్రభుత్వం సమకూర్చి ందని తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల వద్దే చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి. గౌరీ శంకర్, ఏవో జీవీఎస్ గోపాలరావు, సీనియర్ అసిస్టెంట్ డి. సురేష్ కుమార్, స్వచ్ఛ భారత్ జిల్లా కన్సల్టెంట్ సాహెబ్, సిహెచ్ సింహాచలం, మండల కో-ఆర్డినేటర్ సయ్యపురెడ్డి శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీ నేతానియల్ పాల్గొన్నారు.

# జూలై 28, 29న జరగనున్న గిరి ప్రదక్షిణ ఏర్పాట్లపై సమీక్ష



సింహాచలం , మే 11 ( మనం న్యూస్ ): సింహాచల పుణ్యక్షేత్రంలో జూలై 28 మరియు 29 తేదీల్లో అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి వార్షిక గిరి ప్రదక్షిణ , ఆషాఢ పౌర్ణమి వేడుకల ఏర్పాట్లపై నేడు దేవస్థానం కార్యనిర్వహణాధికారి జె. వెంకట్రావు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈఓ చాంబర్‌లో జరిగిన ఈ సమావేశంలో అధికారులతో కలిసి గిరి ప్రదక్షిణ మార్గంలో భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై క్షుణ్ణంగా చర్చించారు. గిరి ప్రదక్షిణ చేసే లక్షలాది మంది భక్తులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా కొండ చుట్టూ ఉన్న 32 కిలోమీటర్ల మార్గంలో తాగునీరు, మజ్జిగ పంపిణీ, తాత్కాలిక షెడ్లు, వైద్య శిబిరాలు మరియు మొబైల్ టాయిలెట్ల ఏర్పాటుపై చర్చించారు. గిరి మార్గంలో ఏ ఏ ప్రదేశాల్లో ఏయే సౌకర్యాలు అవసరమో గుర్తించి, ఆయా పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఈఓ ఆదేశించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ బండారు రాంబాబు గిరి మార్గంలో చేపట్టవలసిన మరమ్మతులు, బారికేడ్ల ఏర్పాటు మరియు లైటింగ్ సౌకర్యాల గురించి ఈఓ కి వివరించారు. వివిధ విభాగాల ఏఈఓలు మరియు పర్యవేక్షక అధికారులు డి ఇ మరి యు ఏఈ లు సమన్వయంతో పనిచేసి భక్తులకు మెరుగైన సేవలందించాలని సూచించారు.

ఈ సమావేశం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మధు లత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు రాంబాబు , ఏఈఓలు ఇతర దేవస్థాన పర్యవేక్షక అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక భవన నిర్మాణాలు చేపట్టండి



భీమునిపట్నం , మే 11 ( మనం న్యూస్ ): భీమిలి జోన్ 3వ డివిజన్లో పలు గ్రామాలలో సామాజిక భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. ఈ మేరకు జోనల్ కమీషనర్ విజయ్ కుమార్ కు సమస్యలను పరిష్కరించాలని గంటా నూకరాజు వినతిపత్రం ద్వారా కోరారు.

నేరెళ్లవలస కోలనీ, తోటవీధి, కాళ్ళవీధి, ఎన్టీఆర్ కోలనీ లో నూతనంగా సామాజిక భవ నాలు నిర్మించాలని, మహాత్మా గాంధీ కళ్యాణ మండపం, రెల్లివీధి, తోట వీధి, గొల్లవీధిలో ఉన్న సామాజిక భవనాలకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ జాబితాను సిద్ధం చేసి ఎమ్మెల్యే గంటా దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని జెడ్ సిని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బంగారు పిచ్చుకల పరిరక్షణకు కృషి చేయండి

- కెమికల్ హెర్బిసైడ్స్ తో రైతు నేస్తాలకు హరించ వద్దు
- రెల్లి, అవురు,దర్భ గడ్డిని నాసనం చేయవద్దు
- చెరువు గట్టుల మీద ఉన్న గడ్డి జాతులు కాపాడాలి
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ



విశాఖపట్నం , మే 11 ( మనం న్యూస్ ): బంగారు పిచ్చుకల పరిరక్షణకు కృషి చేయండి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపు నిచ్చారు. సోమవారం సాయంత్రం ఎంవిపి కాలనీ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కెమికల్ హెర్బిసైడ్స్ , పెస్టిసైడ్స్ తో రైతులు గడ్డి నినీ, క్రిములను చంపుతున్నారని ఈ క్రమంలో గట్ల మీద, గడ్డి దుబ్బుల్లో పొలంలో జీవించే రైతు నేస్తాలైన ఉడుములూ, కప్పలూ, కత్తెర పిట్టలూ, బీ ఈటర్స్, కొంగలు, పిచ్చుకలూ, బంగారు పిచ్చుకలు, బాతులు ఇలా రైతులకు మేలు చేసే అనేక రకాల జీవులు అంతరించి పోతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రెల్లి, అవురు, దర్భ ఇతర జాతుల గడ్డిని నాసనం చేయవద్దని కోరారు . చెరువు గట్టుల మీద ఉన్న గడ్డి జాతులు, తుప్పలూ, దొంకలూ కాపాడాలి అని కోరారు. భూమి మీద ఏ జీవి అంతరించినా నష్టం మానవాళికే అని హెచ్చరించారు. ప్రకృతి ఆధారంగా పంటలు పండించే వారందరూ బాగా లబ్ధి పొందుతున్నారని వివరించారు,



సుభాష్ పాలేకర్ అయిదు అంచెల విధానం, గో ఆధారిత వ్యవసాయం, ప్రకృతి ఆధారంగా వ్యవసాయం, అడవి వ్యవసాయం ఇలాంటి వ్యవసాయ పద్ధతులను రైతులు అనుసరించాలని కోరారు. ప్రభుత్వం సైతం రసాయనాలు వినియోగించకుండా పంటలు పండించే రైతులకు సహకరించాలని, జీవజాతులను పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ సమన్వయకర్త జెరాజేశ్వరి పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల నిర్మాణానికి బ్రేక్..చాలాచోట్ల పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్లు

విశాఖపట్నం , మే 11 ( మనం న్యూస్ ): పేదల కోసం నగర శివారు ప్రాంతాల్లో అభివృద్ధి చేసిన లేఅవుట్‌లలో ఆప్షన్-3 కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణానికి బ్రేక్ పడింది. బిల్లులకు గ్యారంటీ లేదనే వదంతులు రావడంతో చాలా కాలనీల్లో కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారు. హౌసింగ్ అధికారులు కూడా పట్టించుకోవడం మానేశారు. ఈ నేపథ్యంలో ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విశాఖ శివారు ప్రాంతాల్లో 73 లేఅవుట్‌లలో 1.1 లక్షల మందికి సెంటు భూమిలో ఇళ్ల నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో అనుమతులు ఇచ్చారు. పలు కారణాలతో 85 వేల ఇళ్ల పనులు మాత్రమే ప్రారంభమయ్యాయి. ఇంటి నిర్మాణానికి పీఎంఏవై పథకం కింద మంజూరైన రూ.1.5 లక్షలకు అదనంగా రాష్ట్రం రూ.30 వేలు మంజూరుచేసింది. ఈ పథకంలో మూడు ఆప్షన్లు ఉన్నాయి. ఆప్షన్-1లో లబ్ధిదారుడు స్వయంగా ఇల్లు నిర్మించుకోవడం. ఆప్షన్-2 కింద ప్రభుత్వం మెటీరియల్ ఇస్తే లబ్ధిదారుడు ఇల్లు పూర్తిచేసుకోవడం. ఆప్షన్-3 కింద ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వడం. ఆప్షన్-3 ఎంచుకున్న లబ్ధిదారులకు సంబంధించిన ఇళ్ల నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం అనధికారికంగా కాంట్రాక్టర్లను అప్పగించింది. బిల్లుల్లో ఇబ్బంది లేకుండా లబ్ధిదారుడు-బ్యాంకు-కాంట్రాక్టర్ మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. దీని ప్రకారం లబ్ధిదారుడి ఖాతాకు వచ్చే నగదును బ్యాంకు అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ ఖాతాకు జమ చేయాలి. అయితే మొదటి నుంచి అనుకున్న మేర పనులు జరగలేదు సరికదా కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై మెటీరియల్ విక్రయించేసి కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారు.

# ప్రవేశ పరీక్షలో ఎంపికైన విద్యార్థుల జాబితా విడుదల



అనకాపల్లి / చీడికాడ ,మే 11 ( మనం న్యూస్ ): ఏపీ మోడల్ స్కూల్ మంచాల చీడికాడ లో 2026-27 విద్యా సంవత్సరానికిగాను 6వ తరగతిలో ప్రవేశానికి ఎంపికైన విద్యార్థుల జాబితా విడుదలైందని ప్రిన్సిపల్ సిహెచ్ వెంకటలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఎంపికైన విద్యార్థులకు పాఠశాల నుండి ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో పాటు సెలెక్షన్ లిస్ట్ ను పాఠశాల ప్రదర్శించడం జరిగిందనీ,ఎంపికైన అభ్యర్థులు ఆధార్,కాస్ట్, స్టడీ, టిసి మరియు 3 పాస్పోర్ట్ ఫోటోలను పాఠశాలలో సమర్పించి సీటు కన్ఫర్మ్ చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులురాలు వెంకట లక్ష్మీ తెలిపారు.

# రోడ్డు ప్రమాదం..ఇద్దరికి తీవ్ర గాయాలు



**ఆనందపురం , మే 11 ( మనం న్యూస్ ) :** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని గంభీరం ఆర్టీవో కార్యాలయం సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. బోయపాలెం నుంచి ఆనందపురం వైపు వస్తున్న హోండా షైన్ మోటార్ సైకిల్ రోడ్డు దాటుతున్న పాదాచారుడిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ రైడర్‌కు తలకు తీవ్ర గాయాలు కాగా, పాదాచారుడికి ఎడమ కాలు విరిగినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి ప్రైవేట్ అంబులెన్స్‌లో ఇద్దరినీ విశాఖపట్నం లోని గాయత్రి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. ప్రమాదానికి గురైన మోటార్ సైకిల్ నంబర్ ఏపీ 39 హెచ్‌జెడ్ 1026గా గుర్తించారు. బైక్ రైడర్ కనకరాజు అనకాపల్లి జిల్లా మునగపాక మండలం కాజీ పాలెం గ్రామానికి చెందినవాడు. ప్రస్తుతం భీమిలి ఆర్. తాళ్లవలసలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. ఇతని పిల్లలు తిరుమల కళాశాలలో చదువుతున్నట్లు తెలిసింది. ప్రమాదంలో గాయపడిన పాదాచారుడు పల్లా సన్యాసిరావు పరదేశిపాలెం గ్రామానికి చెందిన వాడిగా గుర్తించారు. ఈ ఘటనపై ఆనంద పురం లా అండ్ ఆర్డర్ పోలీసులకు సమాచారం అందించారు. ఈ కేసును ఆనందపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆధార్ అప్‌డేట్‌కు ప్రత్యేక క్యాంపులు

**అమరావతి , మే 11 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలోని విద్యార్థుల ఆధార్ బయోమెట్రిక్ నవీకరణ తప్పనిసరిగా చేసుకోవాల్సిన వారి కోసం ప్రత్యేక ఆధార్ క్యాంపులను ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకూ, 19 నుంచి 22వ తేదీ వరకూ రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల శాఖ వెల్లడించింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లుకు ఆ శాఖ డైరెక్టర్ ఎం. శివ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. యుఐడిఎఐ పోర్టల్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో మొత్తం 16.51 లక్షల మంది విద్యార్థులకు ఆధార్ బయోమెట్రిక్ నవీకరణ అవసరమని గుర్తించినట్లు ఆదేశాల్లో పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన ప్రత్యేక క్యాంపుల్లో 4.53 లక్షల బయోమెట్రిక్ నవీకరణ పూర్తికాగా, ఇంకా 11.99 లక్షల మందికి సంబంధించి పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాల యాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా 15 నుంచి 17 ఏళ్ల మధ్య వయస్సు గల జూనియర్ కాలేజీ విద్యార్థులపై దృష్టి సారించాలని సూచించారు. నీట్, జెఇఇ వంటి ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వారి ఆధార్ బయోమెట్రిక్ ను నవీకరించుకోకపోతే పరీక్షలకు అనుమతి లభించకపోవచ్చని హెచ్చరించారు.

# చింతపల్లి మన్యంలో విచిత్ర వాతావరణం

## మధ్యాహ్నం దాకా మండే ఎండ.. ఆపై ఈదురుగాలులతో ఉరుములు, మెరుపుల వర్షం




**చింతపల్లి , మే 11 ( మనం న్యూస్ ) :** మనం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మన్యంలో గత వారం రోజులుగా ప్రకృతి వినూత్న రూపాన్ని ప్రదర్శిస్తోంది. ఉదయం సూర్యోదయం మొదలైన కొద్ది గంటల్లోనే మండే వేసవి ఎండ భూమిని అగ్నిగుండంలా మార్చేస్తుండగా, మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా ఆకాశం నల్లటి మేఘాలతో కమ్ముకుని ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఈ విభిన్న వాతావరణ పరిస్థితులు మన్య ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఉదయం వేళ నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ప్రధాన రహదారులు వేడి ఆవిరులు ఎగసిపడుతున్నట్లు కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పనుల కోసం బయటకు వెళ్లే ప్రజలు, వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యే రైతులు, అడవులకు వెళ్లే గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్నానికి చేరుకునే సరికి ఉష్ణోగ్రతలు మరింత పెరిగి వాతావరణం ఉక్కపోతగా మారుతోంది. అయితే మధ్యాహ్నం 2 గంటల తరువాత ఒక్కసారిగా ప్రకృతి స్వరూపం మారిపోతోంది. కొండల మధ్య నుంచి బలమైన ఈదురుగాలులు వీచడం ప్రారంభమవుతోంది. ఆకాశమంతా నల్లటి మేఘాలు కమ్ముకుని, భయానక ఉరుములతో పాటు మెరుపులు మెరుస్తున్నాయి. అనంతరం కుండపోత వర్షం కురుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో గంటల తరబడి వర్షం కురవడంతో రహదారులపై నీరు నిలుస్తోంది. కొండ ప్రాంతాల్లో పొగమంచు మాదిరిగా మేఘాలు దిగివచ్చి ప్రకృతిని మరింత ఆహ్లాదకరంగా మార్చుతున్నాయి. ఈదురుగాలుల ప్రభావంతో కొన్ని గ్రామాల్లో చెట్ల కొమ్మలు విరిగి రహదారులపై పడుతున్నాయి. విద్యుత్ తీగలు దెబ్బతినడంతో పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. గిరిజన గ్రామాల్లో ప్రజలు మెరుపుల భయంతో ఇళ్లలోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మరోవైపు, మండే ఎండల తర్వాత కురుస్తున్న ఈ వర్షాలు మన్య ప్రాంతాన్ని చల్లబరుస్తుండటంతో ప్రజలు కొంత ఉపశమనం పొందుతున్నారు. రైతులు మాత్రం ఈ అకాల వర్షాలను ఆశాజనకంగా చూస్తున్నారు. వేసవి తీవ్రతతో ఎండిపోయిన భూమికి తేమ అందుతుండటంతో పంటలకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. అడవుల్లో కూడా ఈ వర్షాల కారణంగా పచ్చదనం పెరుగుతోంది. చెరువులు, చిన్న వాగులు నీటితో కళకళలాడుతున్నాయి. మన్య ప్రాంత ప్రజలు ప్రస్తుతం "ఉదయం ఎండాకాలం.. మధ్యాహ్నం వర్షాకాలం" అన్నట్లుగా మారిపోయిన వాతావరణాన్ని ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. ప్రకృతి ఒక్క రోజులోనే రెండు ఋతువులను చూపిస్తున్నట్లుగా చింతపల్లి మన్యంలో వాతావరణం మారిపోవడం విశేషంగా మారింది. అధికారులు మాత్రం ఉరుములు, మెరుపుల సమయంలో ప్రజలుచెట్ల కింద నిలవకుండా జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

# కోట్లు ఖర్చు చేశారు..మరి రోడ్డెక్కడ సార్ !



**రోలుగుంట , మే 11 ( మనం న్యూస్ ) :** రోలుగుంట మండలంలో అర్ల పంచాయతీలో పాత లోసింగు పెద్ద గురువు మట్టి రోడ్డుపై ఆదివాసీల వినూత్న నిరాశన చేపట్టారు. మంజూరైన నిధులతో రోడ్డు పనులు చేపట్టినా అవి ఎంతో కాలం నిలవలేదు. 'పల్లె పండగ' (ఈ పథకం ప్రారంభించి ఏడాది) పేరిట చేపట్టిన రోడ్డు పనులు గుంతలకే అకింతమైపోయాయి. దీంతో రూ.కోట్లు ఖర్చు పెడుతున్నా రోడ్లెక్కడ అంటూ గిరిజనులు సోమవారం ఆ గుంతల రోడ్లపైనే వినూత్నంగా నిరసన చేపట్టారు. ఉపాధి హామీ పథకం ద్వారా బీటీ రోడు నిర్మాణం కోసం 2024లో రూ.2.5కోట్ల నిధులు మంజూరయ్యాయి. అయితే కేవలం మెటీరియల్ కాంపోనెట్ కోసం అనకాపల్లి కలెక్టర్ ద్వారా సెలక్షన్ ఆర్డర్ కూడా సిద్ధమైంది. ఈ నేపథ్యంలో 'పల్లె పండగ-2025'లో భాగంగా గతేడాది జనవరిలో రోడ్డు పనులకు స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎర్త్ వర్క్, క్రషర్ పిక్కతో రోడ్డు పనులు మొదలెట్టి ఆ తర్వాత అలాగే వదిలేశారు. భారీ వర్షాలకు మొత్తం పిక్కంతా కొట్టుకుపోయింది. రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడంతో జనం డోలీల్లోనే నిండు గర్భిణులకు కొత్తూరు సెంటర్‌కు తీసుకు వస్తున్నారు. రోడ్డు పనులంటూ 2023-24లో రావికమతంలో రోలుగుంట మండల పరిషత్ నిధుల నుంచి మరో రూ.10 లక్షలు వెచ్చించి ఎర్త్‌వర్క్ చేపట్టారు. 2020లో లోసింగి, కొత్త లోసింగి, పెదగరువు గ్రామాల్ని కలిసి ఒక్కో



ఇంటికి రూ.2వేల చొప్పున వసూలు చేసి రూ.6 ఆరు లక్షలు ఖర్చుపెట్టి రోడ్డు ఫార్మేషన్ చేశారు. అయినా భారీ వర్షాలకు చిన్న చిన్న పనులన్నీ కొట్టుకుపోతున్నాయి. పల్లె పండగ కార్యక్రమంలో మరో రూ.1కోటి ఖర్చు చేశారు. అయినా డోలీ మోతలు ఆగడం లేదని గిరిజనం ఆందోళన చెందుతున్నారు. లోసింగిలో 40 మందికి హౌసింగ్ స్కీమ్ అందింది. రోడ్డు మధ్యలో లారీలు కూరుకుపోతున్నాయి. రోడ్డు మార్గం సరిగ్గా లేక, గుంతల్లో లారీలు రాలేక హౌసింగ్ స్కీం కూడా నిలిచిపోయింది. పనుల కోసం ప్రభుత్వం వెచ్చిస్తున్న సొమ్మంతా కాంట్రాక్టర్లు, అధికారులకే ఉపయోగపడుతున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డోలీ మోతలు ఆగాలంటే ఘాట్ రోడ్డు వద్ద తొలుత సీసీ ర్యాంపు వేయాలని, నిబంధనలకు విరుద్ధంగా తూతూ మంత్రంగా పనులు జరిపించి అధికారులు, కాంట్రాక్టర్లు మాత్రం కోట్లాది రూపాయలు జేబుల్లో వేసుకున్నారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఉపాధి హామీ పేరును తొలగించి కేంద్ర ప్రభుత్వం రాంజీ వీబీజీ రాంజీ పేరు పెట్టింది. రోడ్డు పనుల నిమిత్తం రూ.లక్షలకు లక్షలు ఖర్చు చేసినట్టు రికార్డుల్లో చూపిస్తారని, కానీ రోడ్డు పనుల్ని మాత్రం పూర్తి చేయరంటూ ప్రభుత్వ తీరుకు విసిగెత్తి బాధితులు అధికారులు స్పందించకపోతే తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని గ్రామస్తులు గెమ్మిల అప్పారావు, కె.వెంకట్రావు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె. గోవిందరావు తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విజయనగరం సబ్‌డివిజన్‌లో సెక్షన్ - 30 అమలు

- ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి
- ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు : ఇన్‌చార్జి డీఎస్పీ ఎస్. రాఘవులు



**విజయనగరం , మే 11 ( మనం న్యూస్ ) :** విజయనగరం సబ్‌డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా మే 11 నుంచి జూన్ 9 వరకు సెక్షన్ - 30 పోలీసు చట్టాన్ని అమలు చేస్తున్నట్లు విజయనగరం ఇన్‌చార్జి డీఎస్పీ ఎస్. రాఘవులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసు శాఖ ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించడం నిషేధమని స్పష్టం చేశారు. ముందస్తు అనుమతులు పొందకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించి శాంతియుత వాతావరణ పరిరక్షణకు సహకరించాలని ఆయన కోరారు. ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలనుకునే వారు ముందుగా విజయనగరం డీఎస్పీ కార్యా లయంలో దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా నిరసన కార్యక్రమాలు చేపడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామని ఇన్‌చార్జి డీఎస్పీ ఎస్. రాఘవులు హెచ్చరించారు.

# మన్యానికి మకుటాయమానంగా "మే ఫ్లవర్"

### ఎర్రని అగ్నిగోళంలా విరబూసే ప్రకృతి అద్భుతం..చూసిన వారిని మంత్రముగ్ధులను చేసే పుష్ప సోయగం

**చింతపల్లి , మే 11 ( మనం న్యూస్ ) :** వేసవి ఎండలు మండిపోతున్న వేళ.. మన్య ప్రాంతాల్లో ప్రకృతి మాత్రం తనదైన శైలిలో రంగుల హరివిల్లును విరబూయిస్తోంది. అడవి ఒడిలో, ఇంటి ముందర, పచ్చని నేలపై ఎర్రటి అగ్నిగోళంలా మెరిసిపోతూ కనిపించే "మే ఫ్లవర్" ప్రస్తుతం మన్యానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. సంవత్సరానికి ఒక్కసారే వికసించే ఈ అరుదైన పుష్పం అందాలు చూసినవారు క్షణం ఆగి తిలకించకుండా ఉండలేని పరిస్థితి నెలకొంది. ఎర్రటి సన్నని రేకులు వందల సంఖ్యలో కలిసి గుండ్రంగా ఏర్పడే ఈ పుష్పం చూడటానికి నిప్పు బంతిలా కనిపిస్తుంది. ప్రకృతి తన చేతులతో జాగ్రత్తగా అల్లిన ఎర్రని పూల కిరీటంలా ఈ పుష్పం మెరిసిపోతుండటంతో గ్రామీణ ప్రాంతాల్లో చిన్నా పెద్దా అందరూ దీన్ని ఆసక్తిగా వీక్షిస్తున్నారు. ముఖ్యంగా ఉదయపు సూర్యకిరణాలు ఈ పుష్పాలపై పడినప్పుడు అవి మరింత కాంతివంతంగా మెరుస్తూ చూపరులను మైమరపింపజేస్తాయి. మే నెలలో మాత్రమే విరబూసే ఈ పుష్పానికి "మే ఫ్లవర్", "మే పుష్పం" అనే పేరు వచ్చింది. శాస్త్రీయంగా దీనిని స్కాడాక్సిస్ మల్టీఫ్లోరస్ అని పిలుస్తారు. "ఫుట్‌బాల్ లిల్లీ", "బ్లడ్ లిల్లీ" పేర్లతో కూడా ఇది ప్రసిద్ధి చెందింది. లిల్లీ జాతికి చెందిన ఈ దుంప మొక్కను ఒకసారి నాటితే సంవత్సరాల పాటు జీవించి ప్రతి వేసవిలో తన అందాలతో అలరిస్తుంది. మన్యంలో కనిపించే ప్రకృతి వైవిధ్యానికి ఈ మే ఫ్లవర్ ఒక అందమైన గుర్తుగా నిలుస్తోంది. ఎండలు ఎంత తీవ్రంగా ఉంటే ఈ పుష్పాలు అంతగా విరబూయడం విశేషం. ఇసుక నేలల్లో ఇవి బాగా పెరుగుతాయి. దుంపలు పాతబడే కొద్దీ పూల పరిమాణం కూడా పెరుగుతుండటంతో సంవత్సరానికొకసారి మరింత అందంగా వికసిస్తాయి. ఒక పువ్వు పూర్తిగా వికసించేందుకు పది నుంచి పదిహేను రోజుల సమ



యం పడుతుంది. మొక్క ఒకటిన్నర నుంచి రెండు అడుగుల ఎత్తు వరకు పెరిగి మిగతా కాలంలో పచ్చని వెడల్పాటి ఆకులతో పరిసరాలను అందంగా మార్చేస్తుంది. అందుకే చాలామంది తమ ఇళ్ల ముందు, తోటల్లో ఈ మొక్కలను ప్రత్యేకంగా పెంచుతున్నారు. అలంకరణలో కూడా ఈ పుష్పానికి ప్రత్యేక స్థానం ఉంది. పొడవాటి ఫ్లవర్ వాజ్‌లలో ఉంచితే వారం రోజులకుపైగా వాడిపోకుండా తాజాగా కనిపిస్తుంది. దీంతో సహజ అందాలను ఇష్టపడేవారు ఈ పుష్పాలను ఇంటి అలంకరణలో వినియోగిస్తున్నారు. ప్రస్తుతం చింతపల్లి, జీకేవీధి, అరకు, ముంచంగిపుట్టు తదితర ఏజెన్సీ ప్రాంతాల్లో మే ఫ్లవర్ విరబూసి ప్రకృతి సోయగాన్ని మరింత పెంచుతోంది. ఏడాదికి ఒక్కసారే అతిథిలా వచ్చి కొద్దిరోజుల పాటు అలరించి మళ్లీ కనుమరుగయ్యే ఈ పుష్పం.. ఇప్పుడు మన్య ప్రజలను మాత్రమే కాదు, ప్రకృతి ప్రేమికుల హృదయాలను కూడా గెలుచుకుంటోంది.



# మంత్రి లోకేశ్ పర్యటనకు పక్కాగా ఏర్పాట్లు

### వివిధ శాఖల అధికారులతో సమావేశమైన జేసీ టి.శ్రీపూజ

**పాడేరు , మే 11 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేశ్ బుధవారం పాడేరులో పర్యటించనున్న నేపథ్యంలో పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ ఆదేశించారు. మంత్రి లోకేశ్ పర్యటనపై కలెక్టరేట్‌లో సోమవారం రాత్రి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యంగా మంత్రి లోకేశ్ పర్యటనలో ప్రొటోకాల్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే హెలీప్యాడ్ వద్ద చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేయాలని, వాహనాల పార్కింగ్‌ను పక్కాగా చూడాలన్నారు. అందుకు పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనులు చేయాలని సూచించారు. మంత్రి కాన్వాయ్ పార్కింగ్, ఇతర వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. కాన్వాయ్‌లో వాహనాన్నీ ఫిట్‌నెస్‌గా ఉండేలా చూడాలని, ఫైరింజన్, అంబులెన్సులు సైతం పక్కా కండీషన్‌లో ఉండాలన్నారు. హెలీప్యాడ్ నుంచి లగిశపల్లి, కాడెలి, నక్కలపుట్టు మీదుగా ఎస్పీ కార్యాలయం సమీపంలోని తుమ్మరమెట్ట వద్దకు మంత్రి లోకేశ్ చేరుకుంటారన్నారు.



ఆయా ప్రాంతాల్లో రోడ్లను పరిశుభ్రం చేయాలని, మంత్రి కార్యక్రమానికి తరలివచ్చే జనానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.

మంత్రి పర్యటన ఏర్పాట్లను అప్పగించిన ఆయా శాఖల అధికారులు పక్కాగా ఏర్పాట్లు చేయాలని జేసీ సూచించారు.

ఈ కార్యక్రమంలో చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతిమిశ్రా, జిల్లా రెవెన్యూ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ వి.మురళి, సమగ్ర శిక్ష ఏపీసీ స్వామినాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సాయి సంహిత ట్రస్ట్ వితరణ




**మధురవాడ , మే 11 ( మనం న్యూస్ ) :** సాయి సంహిత ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం కొమ్మాది మోడల్ ప్రైమరీ స్కూల్ నకు వైట్ ప్యానల్ బోర్డు బిగ్ సైజ్ డొనేట్ చేశారు. సంస్థ చైర్మన్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ త్వరలో అన్ని తరగతులుకు వైట్ బోర్డులు కొమ్మాది పాఠశాలకు అందించాలని తమ సంస్థ నిర్ణయించిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ పట్నాయక్ మాట్లాడుతూ వైట్ బోర్డుల వలన ప్రాథమిక అక్షరాస్యత సంఖ్య జ్ఞానం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. రెడీనెస్ కార్యక్రమాలు విద్యార్థులకు ఉపయోగంగా ఉ ంటుందని తెలిపారు.

# పోర్టులో కీలక ప్రాజెక్టులకు శ్రీకారం

## పూర్తయిన అభివృద్ధి పనులు ప్రారంభం



**విశాఖపట్నం , మే 11 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం పోర్టులో పలు కీలక ప్రాజెక్టులకు పోర్టు చైర్మన్ అంగముత్తు సోమవారం శంకుస్థాపన చేశారు. అన్ని గేట్ల వద్ద అండర్ వెహికల్ స్కానింగ్ పరికరాలు, కార్గో గేట్ల వద్ద రేడియోలాజికల్ డిటెక్షన్ పరికరాలు, కాన్వెంట్ జంక్షన్ నుంచి హెచ్-7 జంక్షన్ వరకు బీటీ రహదారి నిర్మాణం, ఓర్ హ్యాండ్లింగ్ కాంప్లెక్స్‌లో రహదారుల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే పూర్తయిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఇందులో పోర్టులో 38 కి.మీ. రైల్వే ట్రాక్ విద్యుద్దీకరణ, పరిపాలనా భవనంలో డిస్‌ప్లే కారిడార్, ఎస్‌టీపీ వద్ద 170 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటు, ప్రస్తుతం ఉన్న ఎంసీహెచ్‌పీ రైల్వే ట్రాక్ అప్‌గ్రేడేషన్, కస్టమ్స్ ప్రహరీ వంటివి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పోర్టు సెక్రటరీ శంకర్‌బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఉక్కు కర్మాగారంలోని థర్మల్ పవర్ ప్లాంటు (టీపీపీ) విభాగంలో సోమవారం కార్బన్ మోనాక్సైడ్ లీక్ కావడంతో నలుగురు కాంట్రాక్టు కార్మికులు అస్వస్థతతకు గురయ్యారు. వివరాలిలా ఉన్నాయి. టీపీపీ విభాగంలో ఓ కాంట్రాక్టు సంస్థ వద్ద జీవీఎంసీ 77వ వార్డు నమ్మిదొడ్డి ప్రాంతానికి చెందిన నమ్మి శ్రీనివాసరావు (37), దాసరి తాతారావు (55), దాసరి అప్పన్నరెడ్డి (43), దేవాడకు చెందిన ఎండీ అజీజ్ (51) పనిచేస్తున్నారు. వీరంతా సోమవారం ఎనిమిది మీటర్ల ఎత్తులో గల ప్లాట్‌ఫామ్‌పై నిల్చుని కప్లింగ్ మార్చే పనులు చేస్తున్నారు. ఆ సమయంలో పైపులో ఉన్న కార్బన్ మోనాక్సైడ్ లీకైంది. దీంతో నలుగురూ స్పృహ తప్పి కిందపడిపోయారు. ఈ విషయాన్ని సమీపంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు గుర్తించి వెంటనే గ్యాస్ వాల్వ్‌ను కట్టేశారు. అస్వస్థతకు గురైన కార్మికులను వెంటనే ఉక్కు జనరల్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడ నుంచి గాజువాకలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అయితే కింద పడిపోయే సమయంలో నమ్మి శ్రీనివాసరావు కాలు కప్లింగ్‌లో ఇరుక్కుపోవడంతో తీవ్ర గాయమైంది. సమాచారం అందుకున్న స్టీల్‌ప్లాంటు పోలీసులు విచారణ జరుపుతున్నారు. క్షతగాత్రులను స్టీల్‌ప్లాంటు కాంట్రాక్టు లేబర్ యూనియన్ సీఐటీయూ నాయకులు నమ్మి రమణ పరామర్శించారు. ప్రమాదంపై దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. వేసవిలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాఖ-ఢిల్లీ, విశాఖ-నిజాముద్దీన్, విశాఖ-ఫరీదాబాద్ మధ్య ఒక ట్రిప్పు (రానుపోను) ప్రత్యేక రైళ్లు ప్రవేశపెడుతున్నామని సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. విశాఖ-ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ (08511) ఈనెల 22న ఉదయం 4.15 గంటలకు విశాఖలో బయలుదేరి మరుసటిరోజు రాత్రి 11.00 గంటలకు ఢిల్లీ చేరుతుంది.

తిరుగు ప్రయాణంలో ఢిల్లీ-విశాఖ ఎక్స్‌ప్రెస్ (08512) ఈనెల 25న ఉదయం వేకువజామున 2.00 గంటలకు ఢిల్లీలో బయలుదేరి మరుసటిరోజు సాయంత్రం 5.00 గంటలకు విశాఖ చేరుతుంది. విశాఖ-న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్ (08517) ఈనెల 22న ఉదయం 3.30 గంటలకు విశాఖలో బయలుదేరి మరుసటిరోజు రాత్రి 10.30 గంటలకు న్యూఢిల్లీ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో న్యూఢిల్లీ-విశాఖ ఎక్స్‌ప్రెస్ (08518) ఈనెల 25న వేకువజామున 1.45 గంటలకు న్యూ ఢిల్లీలో బయలుదేరి మరుసటిరోజు సాయంత్రం 4.00 గంటలకు విశాఖ చేరుతుంది. విశాఖ-నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్ (08513) ఈనెల 21న సాయంత్రం 5.40 గంటలకు విశాఖలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 11.40 గంటలకు నిజాముద్దీన్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో నిజాముద్దీన్-విశాఖ ఎక్స్‌ప్రెస్ (08514) ఈనెల 24న రాత్రి 11.55 గంటలకు నిజాముద్దీన్‌లో బయలుదేరి మరుసటిరోజు రాత్రి 10.40 గంటలకు విశాఖ చేరుతుంది. విశాఖ-ఫరీదాబాద్ ఎక్స్‌ప్రెస్ (08515) ఈనెల 21న ఉదయం 4.15 గంటలకు విశాఖలో బయలుదేరి 23న ఉదయం 8.00 గంటలకు ఫరిదాబాద్ చేరుతుంది. తిరుగు ప్రయాణయంలో ఫరీదాబాద్-విశాఖ ఎక్స్‌ప్రెస్ (08516) ఈనెల 24న అర్ధరాత్రి 12.10 (తెల్లవారితే 25వ తేదీ) ఫరీదాబాద్‌లో బయలుదేరి 26వ తేదీ అర్ధరాత్రి 12.45 గంటలకు (తెల్లవారితే 27వ తేదీ) విశాఖ చేరుతుంది.

# పోర్టబిలిటీ దుర్వినియోగం..ఇతర డిపోల పరిధిలోకి కొందరు డీలర్ల చొరబాటు



**విశాఖపట్నం , మే 11 ( మనం న్యూస్ ) :** పౌర సరఫరాల శాఖ కల్పించిన పోర్టబిలిటీ (వేరొక ప్రాంతానికి చెందిన వారికి సరుకులు ఇవ్వడం) వెసులుబాటు దుర్వినియోగం అవుతోంది. దీనివల్ల కొన్ని డిపోల్లో సరుకులు పూర్తిగా పంపిణీ అవుతుండగా, మరికొన్ని డిపోల్లో మూడింట ఒక వంతు మిగిలిపోతున్నాయి. సరుకులు పూర్తిగా ఇచ్చిన డిపోలకు అదనపు కోటా కోసం అధికారులు సిద్ధమవుతున్నారు. దీనిపై నరుకులు మిగిలిపోయిన డీలర్లు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. స్టాకు ఉన్న డిపో నుంచి సరుకులను అవసరమైనచోటకు తరలించడం లేదా కార్డుదారులకు ఇవ్వడం కాకుండా అదనపు కోటా కేటాయించడం వల్ల పౌర సరఫరాల సంస్థపై అదనపు భారం పడుతుందని చెబుతున్నారు. ప్రతినెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు బియ్యం కార్డుదారులకు సరుకులు అంటే బియ్యం, పంచదార, గోధుమపిండి, రాగులు పంపిణీ చేస్తుంటారు. పదో తేదీ సాయంత్రం తరువాత డిపోల్లో ఉన్న స్టాకును పరిగణనలోకి తీసుకుని అవసరమైన డిపోలకు అదనపు కోటా ప్రతిపాదిస్తారు. అయితే సరుకులు మిగిలిన డిపోల నుంచి అవసరమున్న డిపోలకు మళ్లించాల్సి ఉన్నా...అందుకు భిన్నంగా కొన్ని డిపోలకు అదనపు కోటా ప్రతిపాదిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వన్‌టౌన్ ఏరియాలో డిపో నంబరు 148కు 9,450 కిలోల బియ్యం కేటాయించగా, సోమవారం నాటికి 3,817 కిలోలు ఉన్నాయి. అలాగే డిపో నంబరు 254కు 12,200 కిలోలు కేటాయించగా ఇంకా 4,863 కిలోలు, 44 నంబరు డిపోకు 17,150 కిలోలు కేటాయించగా 5,846 కిలోలు, 259 నంబర్ డిపోకు 14,230 కిలోలకుగాను 4,773 కిలోలు, డిపో నంబరు 238కు 12,725 కిలోలకుగాను ఇంకా 5,512 కిలోలు బియ్యం ఉండిపోయాయి. అదే సమయంలో డిపో నంబరు 265కు 10,170 కిలోలకుగాను కేవలం 25 కిలోలు, డిపో 146కు 13,620 కిలోలకు 1,000కిలోలు మాత్రమే నిల్వలు ఉన్నాయి. ఒకే ప్రాంతంలో సరుకులు ఉన్న డిపో నుంచి సరుకులు లేని డిపోకు కేటాయించే అవకాశం ఉంది. లేదా కార్డుదారులకు సమాచారం ఇవ్వాలని డీలర్లకు అధికారులు సూచించే అవకాశం ఉంది. కానీ పోర్టబిలిటీని అడ్డంపెట్టుకుని తన డిపోతో అనుసంధానం కాని బియ్యం కార్డులకు సరుకులు ఇచ్చే డీలర్లకు ప్రయోజనం కలిగించేలా పౌర సరఫరాల శాఖలో కొందరు క్షేత్రస్థాయి సిబ్బంది అదనపు కోటాకు ప్రతిపాదిస్తున్నారు. నగరంలో మూడు సర్కిళ్లలో సుమారు 450 డిపోలు ఉండగా వలస ప్రజలు ఎక్కువగా ఉండే ఆరిలోవ, మధురవాడ, గాజువాక, పెందుర్తి, వేపగుంట, అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం ప్రాంతాలకు అదనపు కోటా అవసరం పడుతుంది. ఇక్కడ కూడా అదనపు కోటా ఇచ్చే ముందు ఈ ప్రాంతంలో సరుకులు ఉండే డిపోలను గుర్తించి అక్కడ నుంచి సరుకులు అవసరం ఉన్న డిపోలకు మళ్లించవచ్చు. అయితే పెద్దగా వలసలు లేని వన్‌టౌన్‌లో పలు ప్రాంతాల్లో బియ్యం కొనుగోలు చేసే కొందరు డీలర్లు అన్ని ప్రాంతాలకు వెళ్లి కార్డుదారులకు సరుకులకు బదులు సొమ్ములు ఇస్తున్నారు. ఇటువంటి వారే అదనపు కోటా కోసం వెంపర్లాడుతున్నారు. దీనిపై జిల్లా పౌర సరఫరాల అధికారి వి.భాస్కరరావు వద్ద ప్రస్తావించగా అవసరమైన డిపోలకు అదనపు కోటా ఇవ్వాలని చెకింగ్ ఇన్‌స్పెక్టర్ల నుంచి ప్రతిపాదనలు కోరామన్నారు. ఎక్కువగా సరుకులు మిగిలిన డిపోలకు వెళ్లి సరుకులు తీసుకోవాలని కార్డుదారులకు తమ సిబ్బంది సూచిస్తున్నారని అన్నారు.


### విజయనగరంలో టిడిపి ఆఫీసు నిర్మాణానికి భూమి పూజ



**విజయనగరం , మే 11 ( మనం న్యూస్ ) :** విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభించిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు గంట్యాడ శ్రీదేవి జిల్లా శాసనసభ్యులు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయాన్ని భూమి పూజ కార్యక్రమాన్ని చేసి ప్రారంభించిన అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు నాగార్జున మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయ స్థల శంకుస్థాపన నిర్వహించడం గొప్ప భావోద్వేగంగా ఉందన్నారు ప్రజల తరపున నిలబడిన ఏకైక పార్టీ టిడిపి పార్టీ అన్నారు ఇది జిల్లాకు ఒక శుభ పరిణామం అన్నారు గత 40 సంవత్సరాలుగా పెద్దలు అశోక్ గజపతిరాజు స్వగృహాన్ని పార్టీ కార్యాలయంగా వాడుకున్నామన్నారు అందుకు వారికి జిల్లా ప్రజల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ పార్టీ కార్యాలయం జిల్లా పార్టీ కార్యకర్తలు నాయకులు అందరి కల నెరవేరనున్నది అన్నారు. విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఈ ప్రాంతం అఖండ విజయాన్ని అందిస్తూ వస్తుందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పార్టీకి చేస్తున్న సేవలు అనలేనివి అన్నారు సామాన్య కార్యకర్తగా ఉంటూ ఒక నిబద్ధత కలిగిన వ్యక్తి అశోక్ గజపతిరాజు అన్నారు చరిత్ర ఉన్నంతవరకు పార్టీ శాశ్వతంగా ఉంటుందన్నారు. రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళగా భావించి స్థాపించిన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అన్నారు అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా సుదీర్ఘకాలంగా పనిచేస్తూ వస్తున్నారన్నారు పార్టీ కార్యాలయం అనేది ఒక అండగా ప్రతి కార్యకర్తకు ఒక అండగా ఉంటుందన్నారు. 66 సంవత్సరాలు పర్మనెంట్ లీస్టు స్థాపించడం జరుగుతుందన్నారు ఎంతోమంది రాజకీయ నాయకులను తయారు చేసింది తెలుగుదేశం పార్టీ అన్నారు 43 సంవత్సరాలు అశోక్ గజపతిరాజు ఎంత పార్టీ ఆఫీసు నడవడం గొప్ప విషయం అన్నారు. బొబ్బిలి శాసన సభ్యులు దేవి నాయన మాట్లాడుతూ చారిత్రాత్మకమైన కార్యక్రమంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు ఏ స్ఫూర్తి ఆకాంక్షలతో పార్టీ కార్యాలయం శంకుస్థాపన జరగడం జరుగుతుందో అది నెరవేరాలని కోరుకోవడం జరుగుతుందన్నారు అశోక్ గజపతిరాజు చల్లటి నీడలో ఎన్నాళ్ళు పార్టీ జీవించడం జరిగిందన్నారు అదేవిధంగా మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ చల్లగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళి మాట్లాడుతూ జిల్లాకు పార్టీకి ప్రజలకు లోకేష్ డెసిషన్ ఒక శుభ పరిణామం అన్నారు చంద్రబాబు విజన్ 3 నిదర్శనం అన్నారు టిడిపి పోలిట్బ్యూరో బ్యూరో సభ్యులు శ్రీదేవి మాట్లాడుతూ ఇది పార్టీ కార్యాలయం కాదు దేవాలయ శంకుస్థాపన అన్నారు. ప్రతి కార్యకర్తకు కార్యకర్తలకు గుర్తింపు ఉండే విధంగా పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు అందుకు నేనే ఉదాహరణ అన్నారు.

# కొత్త హై స్పీడ్ ఎ3 కలర్ ఎంఎఫ్‌డి మరియు డాక్యుమెంట్ స్కానర్‌లతో వ్యాపార పోర్ట్ ఫోలియోను విస్తరించిన కానన్ ఇండియా

**విశాఖపట్నం , మే 11 ( మనం న్యూస్ ):** డిజిటల్ ఇమేజింగ్ సొల్యూషన్స్‌లో అగ్రగామిగా నిలిచిన కానన్ ఇండియా, నేడు ఇమేజ్ ఫోర్స్ జ3150 ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. అధిక పనితీరు కలిగిన ఈూ3 కలర్ మల్టీఫంక్షన్ డివైస్‌ను ప్రత్యేకంగా ఎంటర్‌ప్రైజ్‌లు, ఎస్ఎంఈలు, ప్రభుత్వ సంస్థలు మరియు కాపీ షాప్ యజమానుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించారు. నిమిషానికి గరిష్ఠంగా 50 పేజీల వరకు హై-స్పీడ్ కలర్ అవుట్‌పుట్‌ను అందించే ఇమేజ్ ఫోర్స్ జ3150, అధిక పరిమాణ ప్రింటింగ్ అవసరాలున్న వాతావరణాల్లో స్థిరమైన నాణ్యత, విశ్వసనీయత మరియు విభిన్న మీడియా సపోర్ట్‌ను అందిస్తుంది. ఈ కొత్త ఉత్పత్తి ఆవిష్కరణతో, కీలక రంగాలు మరియు కొత్త మార్కెట్లలో తన విస్తరణను మరింత బలోపేతం చేయడం, అదనపు మార్కెట్ వాటాను సాధించడం, అలాగే లేజర్ కాపియర్ మార్కెట్‌లో వరుసగా 10 సంవత్సరాలుగా కొనసాగుతున్న నెం.1 స్థానాన్ని మరింత దృఢపరచుకోవడం లక్ష్యంగా కానన్ ఇండియా  పేర్కొంది1. తన డాక్యుమెంట్ డిజిటైజేషన్ పోర్ట్‌ఫోలియోను మరింత బలోపేతం చేస్తూ, కానన్ ఇండియా ఇమేజ్‌ఫార్ములా ణ=జ340 మరియు ణ=జ350 అల్ట్రా-కాంపాక్ట్ హైస్పీడ్ డాక్యుమెంట్ స్కానర్‌లను కూడా ఆవిష్కరించింది. వేగవంతమైన, ఖచ్చితమైన మరియు విశ్వసనీయ డాక్యుమెంట్ క్యాప్చర్ కోసం రూపుదిద్దుకున్న ఈ స్కానర్‌లు, ఎంటర్‌ప్రైజ్‌లు, ఎస్ఎంఈలు మరియు ప్రభుత్వ సంస్థలు అధిక పరిమాణంలో ఉన్న డాక్యుమెంట్లను సమర్థవంతంగా డిజిటైజ్ చేయడానికి, అలాగే సమాచార వర్క్‌ఫ్లోలను సులభతరం చేయడానికి సహాయపడతాయి. అత్యాధునిక ఇమేజ్ ప్రాసెసింగ్ సామర్థ్యాలు మరియు నిరాటంకమైన సిస్టమ్ ఇంటిగ్రేషన్‌తో




కూడిన DR C340/DR C350 స్కానర్‌లు, వేగవంతమైన నిర్ణయాల ప్రక్రియకు తోడ్పడటంతో పాటు, సంస్థల స్థాయి డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్‌ను మరింత వేగవంతం చేస్తాయి. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా కానన్ ఇండియా ప్రెసిడెంట్ మరియు సీఈఓ అయిన శ్రీ తోషియాకి నోమురా మాట్లాడుతూ, "భారతదేశవ్యాప్తంగా ఎంటర్‌ప్రైజ్‌లు, సంస్థలు మరియు వ్యాపారాల అవసరాలు నిరంతరం మారుతున్న నేపథ్యంలో, వాటికి అనుగుణంగా మా బిజినెస్ ఇమేజింగ్ పోర్ట్‌ఫోలియోను మరింత బలోపేతం చేయడంపైనే కానన్ ఇండియా దృష్టి సారిస్తోంది. ఇమేజ్ ఫోర్స్ C3150 A3 కలర్ వీఖీణ ఆవిష్కరణ ద్వారా, అధిక పనితీరు మరియు విశ్వసనీయత కలిగిన పరిష్కారాలను అందించాలన్న మా నిబద్ధతను మరొకసారి చాటుతున్నాము. ఇది వినియోగ దారులు తమ ప్రింటింగ్ వాతావరణాలను మరింత విస్తరించుకునేందుకు సహాయపడుతుంది. అదేవిధంగా, ఇమేజ్ ఫార్ములా DR C340 మరియు DR C350 స్కానర్‌ల ఆవిష్కరణ, డాక్యుమెంట్ డిజిటైజేషన్ మరియు సమాచార వర్క్‌ఫ్లోలను వేగవంతం చేయాలన్న మా లక్ష్యాన్ని మరింత బలపరుస్తోంది. ఈ పరిష్కారాలు సమిష్టిగా, ఉత్పాదకతను పెంపొందించడం, కీలక రంగాల్లో మా ఉనికిని విస్తరించడం, అలాగే భారత లేజర్ కాపియర్ విభాగంలో మా మార్కెట్ వాటాను మరింత బలోపేతం చేయాలన్న భవిష్యత్ దృష్టికోణాన్ని ప్రతిబింబిస్తున్నాయి" అని తెలిపారు. కొత్తగా విడుదలైన ఉత్పత్తులపై తన అభిప్రాయాలను పంచుకుంటూ, కానన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ శ్రీ సి. సుకుమారన్ మాట్లాడుతూ, "భారతదేశంలోని అత్యంత పోటీభరితమైన వ్యాపార మరియు కమర్షియల్ ప్రింటింగ్ రంగం లో, కలర్ నాణ్యత, వేగం మరియు స్థిరత్వం వినియోగదారుల నమ్మకాన్ని, అలాగే దీర్ఘకాలిక అభివృద్ధిని నేరుగా ప్రభావితం చేస్తాయి. ఈ మార్కెట్ అవసరాలను లోతుగా అర్థం చేసుకుని ఇమేజ్ ఫోర్స్ జ3150 ను అభివృద్ధి చేశాము. ఇది ఎంటర్‌ప్రైజ్‌లు, ఎస్ఎంఈలు మరియు కమర్షియల్ ప్రింటింగ్ వినియోగదారులు రోజువారీ ప్రింటింగ్ పనుల్లో విశ్వసనీయమైన, అత్యున్నత నాణ్యత గల కలర్ అవుట్‌పుట్‌ను అందించడంతో పాటు, తమ అప్లికేషన్ సామర్థ్యాలను మరింత విస్తరించుకునేందుకు సహాయపడుతుంది" అని తెలిపారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, "దీనికి అనుబం ధంగా, ఇమేజ్ ఫార్ములా DR C340 మరియు DR C350 స్కానర్‌లు ప్రభుత్వ, ఎంటర్‌ప్రైజ్ మరియు ఎస్ఎంఈ విభాగాల్లో వేగంగా పెరుగుతున్న డాక్యుమెంట్ డిజిటైజేషన్ అవసరాలను తీర్చేందుకు రూపొందించబడ్డాయి. ఈ పరిష్కారాలు సమిష్టిగా సంస్థలు తమ డాక్యుమెంట్ వర్క్‌ఫ్లోలను సులభతరం చేసుకోవ డానికి, కార్యనిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరుచు కోవడానికి, అలాగే భారతదేశ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ ప్రయాణా నికి అనుగు ణంగా విస్తరించగల, భవిష్యత్‌కు సిద్ధమైన సమాచార వాతా వరణాలను నిర్మించుకునేందుకు తోడ్పడతాయి" అని తెలిపారు.

## నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు సీజ్...!

### ఎంఆర్ పేట పోలీసుల చర్యలు



**విశాఖ క్రైమ్ , మే 11 ( మనం న్యూస్ ) :** మద్దిలపాలెం జంక్షన్, పోలమాంబ టెంపుల్ జంక్షన్, సిరిపురం పెట్రోల్ బంక్, బీచ్ రోడ్ ప్రాంతాల్లో శనివారం, ఆదివారం అర్ధరాత్రి వేళల్లో నెంబర్ ప్లేట్లు లేకుండా అనుమానాస్పదంగా వాహనాలు నడుపుతూ తిరుగుతున్న 12 మంది యువకుల వాహనాలను ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేశారు. ట్రాఫిక్ సీఐ ఎస్. అమ్మి నాయుడు, మహారాణిపేట ట్రాఫిక్ ఎస్ఐ ఆర్. మహేశ్వరరావు, నాలుగవ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ ఎం. సుదర్శన్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన వాహనాల యజమానుల వ్యక్తిగత చరిత్ర (అంటట?సిడెంట్స్ ) పరిశీలించి అవసరమైన కేసులు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రతి వాహనానికి ముందుభాగం, వెనుకభాగంలో ప్రభుత్వం నిర్దేశించిన హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్  తప్పనిసరిగా అమర్చుకోవాలని స్పష్టం చేశారు. అలాగే ఇకపై రేసింగ్, స్టంట్స్ చేయడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు

## కోడియాక్ ఫోర్ బై ఫోర్ ఆవిష్కరణలతో స్కోడా ఆటో ఇండియా

**విశాఖపట్నం , మే 11 ( మనం న్యూస్ ) :** కొత్త కుషాక్ పరిచయం తర్వాత, స్కోడా ఆటో ఇండియా తన సెకండ్ జనరేషన్ కోడియాక్‌కు వరుస అప్‌డేట్‌లను తీసుకురావడం ద్వారా తన బలమైన ప్రొడక్ట్ మొమెంటంను కొనసాగిస్తోంది. ఈ మెరుగుదలలతో, ఆ బ్రాండ్ తన లగ్జరీ 4 బై 4 ఫ్లాగ్‌షిప్‌ను సమగ్రంగా రిఫ్రెష్ చేయడమే కాకుండా, "లగ్జరీ, యాజ్ ఇట్ షుడ్ బీ" అనే తన సిద్ధాంతాన్ని మరింత బలపరుస్తోంది. ఏప్రిల్ 2025లో భారత దేశంలో స్పోర్ట్‌లైన్ మరియు సెలెక్షన్ ఎల్ అండ్ కే ట్రిమ్‌ల లో ప్రారంభించబడి, తర్వాత లాంజ్ వేరియంట్‌తో జతచేయబడిన కోడియాక్, ఇప్పుడు మూడు విభిన్నమైన ఆఫర్‌ల ద్వారా మరింత స్పష్టమైన మార్పులతో 2026లోకి ప్రవేశిస్తోంది. ప్రతి వేరియంట్ ఒక నిర్దిష్ట కస్టమర్ ఆకాంక్షను తీరుస్తుంది. అంటే మెరుగైన యాక్సెసిబిలిటీ, పెరిగిన స్పోర్టీనెస్ మరియు రాజీలేని ప్రీమియం లగ్జరీ అదే సమయంలో కోడియాక్ యొక్క ప్రత్యేక బలాలైన సున్నితత్వం, బహుముఖ ప్రయోజనం, ఆఫ్ రోడ్ సామర్థ్యం మరియు ఆకట్టుకునే ఆన్-రోడ్ డైనమిక్స్‌ను అలాగే ఉంచుతుంది. ఈ పరిచయం గురించి స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా మాట్లాడుతూ, "2025లో మా అతిపెద్ద సంవత్సరం మరియు 2026 మొదటి త్రైమాసికంలో రికార్డు స్థాయి విజయాల తర్వాత, మా ఫ్లాగ్‌షిప్ కోడియాక్ ఆకర్షణను మరింత పెంచడానికి వేము దానిని అప్‌డేట్ చేస్తున్నాము. 2026 మెరుగుదలలతో మా లక్ష్యం  అని చెప్పారు. యాక్సెసిబిలిటీ, స్పోర్టీనెస్ లేదా ప్రీమియం సోఫిస్టికేషన్ ఏదయినా సరే,



ఇప్పుడు ప్రతి లగ్జరీ 4 బై 4 ఆకాంక్షకు సరిపోయేలా ఒక కోడియాక్ ఉంది. ఈ చేరికలు ఇప్పటికే పటిష్టంగా ఉన్న ఈ బ్రాండ్ గుర్తింపును మరింత బలోపేతం చేస్తాయి మరియు అర్థవంతమైన, సమయానుకూలమైన ప్రొడక్ట్ చర్యలపై మాకున్న దృష్టిని ప్రతిబింబిస్తాయి. భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా స్కోడాకు కోడియాక్ ఒక కీలకమైన స్తంభంగా ఎదిగింది మరియు ఈ రోజు ఇది నిజంగా 'లగ్జరీ, యాజ్ ఇట్ షుడ్ బీ'కి నిదర్శనంగా నిలుస్తుంది" అని అన్నారు.

### కోడియాక్ లాంజ్

లాంజ్ వేరియంట్ విలువ, స్థలం మరియు బహుముఖ ప్రయోజనాల అద్భుతమైన కలయికతో కోడియాక్ శ్రేణికి యాక్సెసిబిలిటీని పెంచుతుంది, ఇది ప్రామాణికంగా 786 లీటర్ల భారీ బూట్ స్పేస్‌ను అందిస్తుంది. ఐదు సీట్ల కాన్ఫిగరేషన్‌లో రూపొందించబడిన కోడియాక్ లాంజ్, కోడియాక్ యొక్క ప్రధాన బలాలైన 2.0 టీఎస్ఐ ఇంజిన్, సెవెన్-స్పీడ్ డీఎస్జీ ట్రాన్స్‌మిషన్ మరియు 4 బై 4 సామర్థ్యాన్ని కలిగి ఉంటూనే, అత్యుత్తమ విలువను కోరుకునే కస్టమర్ల కోసం ప్రత్యేకంగా తయారు చేయబడిందన్నారు.